# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 22, మే 2025 16 పేజీలు






2వ పేజీలో...

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి

2వ పేజీలో...

# ఆపరేషన్ మాడ్.. సక్సెస్

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మృతుల్లో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, మరికొంత మంది అగ్రనేతలు

భారీగా ఆయుధాలు మందుగుండి సామాగ్రి స్వాధీనం..

## 27 మంది మావోయిస్టులు మృతి

చర్ల, మే 21 ,( ప్రభాతవార్త ) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆపరేషన్ బ్లాక్ హిల్స్ చేపట్టి నేటికి నెలరోజులు కావస్తుంది. ఈ నెల రోజుల వ్యవధిలో

16 లో..





పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు

## సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



8వ పేజీలో...













# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి**

**57వ డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 21, ప్రభాతవార్త**

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**మధ్య భారతంలో మారణహోమాన్ని ఆపాలి**

**శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్**

మే 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

పీడిత ప్రజల విముక్తి కోసం గత అర్ధ శతాబ్దం నుండి పోరాటం చేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సా ర్యం వీడి వెంటనే కాల్పులు విరమణ చేయాలని శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో శాంతి చర్చల కమిటి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జైసింగ్ రాథోడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్య భారతదేశంలో జరుగుతున్న పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న అంతర్ యుద్ధంలో సామాన్య ప్రజలు, అమాయక ఆదివాసీలు చనిపోతున్నారని, ఆరు నెలల పాప, గర్భవతి, ఆహారం కోసం అడవికి వెళ్ళిన ఆదివాసీలు అసువులు బాస్తున్నారని, రాజ్యం తరుపున పోలీసులు సైతం మరణించి మధ్య భారతమంతా నెత్తురోడుతున్నదని అన్నారు. చనిపోతున్న వారిలో ఎవరు మావోయిస్టులో, ఎవరు ఆదివాసీలో తెలియని స్థితి నెలకొన్నదని ఈ మారణహోమాన్ని గమనించిన శాంతి చర్చల కమిటి అభ్యర్థన మేరకు మావోయిస్టు పార్టీ కాల్పులు విరమణ చేసి శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకుండా దాడులను మరింత పెంచి సామాన్య ప్రజలను సైతం నిష్కారణంగా చంపేస్తున్నారని, కాల్పుల విరమణ స్థితిలో ఉన్నవాళ్ళను చుట్టుముట్టి చంపేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. భారతదేశంలో రక్తమెందుకు పారాలి? పోలీసులు, సామాన్య ప్రజలు, మావోయిస్టులు ఎందుకు చనిపోవాలని ప్రశ్నించాడు. హక్కుల కోసం పోరాటం జరిగిన నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, అస్సాం, మణిపూర్ ఉద్యమకారులతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్న భారత పాలకులు మావోయిస్టులతో చర్చలు జరిపితే సమస్య ఏంటని ప్రశ్నించారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి వాళ్ళను సంప్రదించాలని చూసినా వారు పట్టించుకోవడం లేదని అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడం కోసం ప్రధాని మోడీ, హోం మంత్రి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఉగ్రవాదులను దేశంపైకి ఉసిగొల్పి అమాకులను చంపుతున్న శత్రు దేశంతో చర్చలు జరుపుతున్న పాలకులు మన దేశ పోరాటయోధులతో ఎందుకు చర్చలు జరపడం లేదో ప్రజలంతా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ ఘడ్ లో ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తె మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపుతామని మానిఫెస్టోలో పొందుపరచి అందుకు బిన్నంగా ప్రవర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యల వల్ల మధ్య భారత దేశంలో ఆదివాసీల జీవనం మొత్తం చిన్నాభిన్నమై జీవించే హక్కు కోల్పోతున్నారని అన్నారు. ఇక నుండి ఏ ఒక్కరు చనిపోయినా మోడీ, అమిత్ షా లే బాధ్యత వహించాలని, మధ్య భారత క్రూరత్వానికి బిజెపి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశ భక్తి అంటే దేశంలోని ప్రజలు అభివృద్ధి చెంది సమానత్వం రావాలని, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టడం కాదని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులను హరించి వేయడాన్ని ఎవరు ఒప్పుకోరని అన్నారు. మావోయిస్టులను చంపిన పోలీసులకు డబ్బులిస్తామని ప్రకటించడం ఏ నీతి అని, ఆర్ ఎస్ ఎస్ నీతి ఇదేనా? ఇది బుద్ధుడు పుట్టిన నేలనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి చర్చల కమిటి రాష్ట్ర సభ్యుడు సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సిద్ధబోయిన లక్ష్మీ ౖనారాయణ, చుంచు రాజేందర్, అనిక్ సిద్ధికి, చిల్ల రాజేంద్రప్రసాద్, బొట్ల బిక్షపతి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ లు మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చలు జరిపి భారతదేశంలోని ప్రజలను కాపాడాలని, చర్చలు జరపాల్సిన పాలకులు బేషిజానికి పోరాదని, చర్చలను పాలనలో బాగంగా చూడాలని అన్నారు. ఆపరేషన్ కగార్ ప్రకటించిన తర్వాత మధ్య భారతదేశంలోని ఆదివాసీ ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా నిర్బంధించి కనీస సౌకర్యాలు లేక హింసిస్తున్నారని, ప్రజలను రక్షించాల్సి న పాలకులు మారణహోమానికి పాల్పడుతుంటే పౌర సమాజం మౌనంగా ఉండరాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడిన పాలకులు అదే ప్రజలను చంపడం దుర్మార్గమని, శాంతి చర్చలను సామాన్యుల సమస్యగా చూడాలని అన్నారు. మావోయిస్టు రాజకీయాలకు శాంతి చర్చల కమిటీకి సంబంధం లేదని, సామాన్య ప్రజలను రక్షించడం, మానవ హననాన్ని ఆపడమే శాంతి చర్చల కమిటి లక్ష్యమని అన్నారు. మధ్య భారతంలో జరుగుతున్న పోరాటాన్ని మానవీయ కోణంలో చూడాలని అన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపడానికి అఖిలపక్ష కమిటీలను వేసిన కేంద్ర ప్రభుత్వం పట్టింపులకు పోకుండా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి అఖిల పక్ష కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. పౌర సమాజం వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్ని ప్రతిపక్ష పార్టీలను సంప్రదించి శాంతి చర్చల కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ నబీ, పండుగ శ్రీనివాస్, ఆదినారాయణ, దొమ్మటి ప్రవీణ్ కుమార్, కోంద్ర నర్సింగరావు, మిద్దేపాక ఎల్లన్న, బానోతు మంగీలాల్, ఉదయ్ సింగ్, డాక్టర్ జగదీష్, ముంజాల బిక్షపతి గౌడ్, రాదండి దేవేందర్, నున్న అప్పారావు, సూరం నిరంజన్, ఐతం నగేష్, నలిగింటి చంద్రమౌళి, సింగారపు అరుణ, పోతరాజు లక్ష్మీనారాయణ, బొమ్షెట్టి వెంకన్న, కందుకూరి దేవదాసు, యాకయ్య, వలపదాసు కుమార్, ఆర్ వి చలం, లాజరస్, కల్లెపెల్లి సుభద్ర, వెంకట నాయక్, మర్రి మహేష్, ధబ్బకట్ల సుమన్, పళ్ళకొండ హరికుమార్, చాగంటి కిషన్, ఎర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ**

*పరకాల మే 21 ( ప్రభాత వార్త)*

యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ తెలిపారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు . రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు. రాజీవ్ గాంధీ



హయాంలో పేదలకు అండదండగా ఉన్నారని తెలిపారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని, దేశంలో యువతకు ఓటుహక్కును కల్పించడంలోను, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారని, అన్ని కుల, మతాలను సమానంగా ప్రోత్సహిస్తూ పరిపాలన కొనసాగించారని, భారతదేశంలో నెహ్రూ, గాంధీ కుటుంబం చేసిన సేవలను నేడు మోడీ ప్రభుత్వం వక్రీకరించి స్వార్థ బుద్ధితో దేశాన్ని మత పరంగా విభజించి కుల, మతపరమైన పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి కృష్ణ కాంత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమలజెమిని, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మంద శ్యామ్ ,నడికూడ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ ,మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమోళి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజ్, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు మోహన్, బొచ్చు అనంత్, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, జూపాక కిషన్, బొమ్మకంటిరాజేష్, బొచ్చు సంపత్, బొచ్చు విద్యాసాగర్, బన్నీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీని సన్మానించిన హమాలి సంఘం నాయకులు

*పరకాల, మే 21 (ప్రభాత వార్త)*

పరకాల ఎరువులు పురుగుమందులు , విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని పరకాల పట్టణ హమాలీ సంఘం నాయకులు సన్మానించారు. ఇటీవల అధ్యక్షుడిగాఏకగ్రీవంగాఎన్నికయినా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందే వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను పరకాల హమాలి సంఘం తరఫున శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు ఆదాము, హమాలీ సంఘం సభ్యులు సామ్యూల్, రమేష్, వెంకట ్, సుధాకర్, చరణ్ పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం..

**- తల్లీ కొడుకు మృతి... నలుగురికి గాయాలు... ఒకరి పరిస్థితి విషమం**

**- అతివేగంగా వచ్చి కారును ఢీ కొట్టిన బొగ్గు టిప్పర్**

కొత్తగూడెం క్రైం, మే 21 – ప్రభాతవార్త:

వీరంతా దైవ దర్శనానికి వెళ్లి వస్తున్నారు... భద్రాచలం శ్రీ సీతారాముల వారిని కూడా దర్శించుకున్నారు. ఇంకా అందరూ కలిసి ఒకే కారులో బయల్దేరారు. భద్రాచలం దాటి కొత్తగూడెం కూడా దాటి వెళ్తున్నారు.. ఇంకో గంట సేపు అయితే తెలంగాణ బార్డర్ దాటి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తారు... అంతలోనే లారీ రూపంలో వచ్చిన మృత్యువు ఆ కుటుంబంలో ఇద్దరిని కబళించింది... అప్పటి వరకు సరదాగా ముచ్చటిస్తూ ఒకరితో ఒకరు జోకులు వేసుకుంటూ... ఎంజాయ్‌గా వెళ్తున్న వారికి అకస్మాత్తుగా, అతివేగంగా ఎదురుగా వచ్చిన లారీ యమపాశంలా చుట్టుకుంది... ఒకే ప్రమాదంలో తల్లీ కొడుకు అనంత లోకాలకు వెళ్లారు... పుష్కర స్నానానికి వెళ్లి వస్తూ ... అనంత లోకాలకువెళ్లడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి... రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకు మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది... వివరాలిలా ఉన్నాయి...

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలను ముగించుకొని ఇంటికి వెళ్తున్న వారిని మృత్యువు లారీ రూపంలో వచ్చి కుటుంబంలోని ఇద్దరు సభ్యులను బలి తీసుకున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరుతపూడి గ్రామానికి చెందిన మామిడిశెట్టి వెంకటపతి కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 19వ తేదీన కాళేశ్వరంలో



జరుగుతున్నటువంటి సరస్వతి పుష్కరాలకు వెళ్లి స్నానాలు ఆచరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరిగి మంగళవారం రాత్రి భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తిరువూరు లోని వారి బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో చుంచుపల్లి మండలం. వ పెనగడప పంచాయతీ పరిధిలోని చంద్రుకుంట బైపాస్ రోడ్డు వద్ద వారు వెళ్తున్న కారును సత్తుపల్లి జేవీఆర్ వోసీ నుంచి ఆర్సీ హెచ్పీకి బొగ్గు లోడు తో వెళ్తున్న టిప్పర్ (లారీ) ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మామిడిశెట్టి కనకదుర్గ (54) అక్కడికక్కడే మృతి చెందారు. కారు నడుపుతున్న కుమారుడు మామిడిశెట్టి వెంకటరత్నం (36) కారు ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో సుమారు రెంగు గంటల పాటు పోలీసులు, లారీ డ్రైవర్లు విశ్వప్రయత్నం చేస్ బయటికి తీశారు. రెండు కాళ్లు పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో అతన్ని వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలిస్తుండగా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ దాటేసరికి అంబులెన్స్ మృతి చెందినట్లు తెలిపారు. అదే కారులో ఉన్న మృతుడి బంధువుల అమ్మాయి దీక్షిత తలకు తీవ్రమైన గాయమైంది. ఖమ్మంకు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ పెద్ద మామిడిశెట్టి వెంకటపతి, కోడలు జ్యోతి స్వరూప, మనవడు చేతన శిరీషకు గాయాలయ్యాయి. ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో మార్పుజరగాలి..





**-సీతారామ నీటి మళ్లింపులో కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**- పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం.**

**- ప్రత్యేక ప్రణాళికతో గ్రామీణ రహదారుల అనుసందానం.**

**- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కాగా పక్కా ఇల్లు మంజూరికి కృషి.**

**- పాల్వంచ రూరల్లో రూ. 4.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ, మే 21 – ప్రభాతవార్త:

జిల్లా రైతాంగ సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా, ఈ ప్రాంత రైతులకు ఈ జిల్లా నీటి వనరు ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్ట్, కాల్వల నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు పరిధిలో 4.49 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... నాటి పాలకులు అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ జిల్లా ప్రజలకు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించాలని ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజకవర్గానికి అధిక సాగునీటిని అందించాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈ జిల్లా రైతులకు నీరు అందించేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి రహదారులు డ్రైన నిర్మాణానికి పక్కా ప్రణాళికతో నిధులు వెచ్చిస్తున్నామని, అతి త్వరలోనే చిన్న చిన్న గల్లి రోడ్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డీని రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వై గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరావు ఉపేందర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల దీనిలు, తినిలు, అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో కార్మికుడు మృతి

ఇల్లందు అర్బన్, మే 21, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఎస్ అండ్ పీసీ విభాగంలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు రాజ్ కుమార్ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. రాజ్ కుమార్ మృతి పట్ల ఎస్ అండ్ పీసీ అధికారులు, సెక్యూరిటీ గార్డులు, ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నేతలు సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### భార్య, భర్తల మధ్య ఘర్షణ - భార్య మృతి

**-భర్త కుమార్‌సిదార్ అరెస్ట్**

నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్త:

భార్య,భర్తల మధ్యన జరిగిన గొడవలో భార్య క్రింద పడి తలకు గాయమై మృతి చెందిన సంఘటన విషయమై బుధవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందుకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి గ్రామం నందు పవర్‌మేక్ ప్రొజెక్ట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన పనులు చేసేందుకు 20 మంది కూలీలు ఉండేందుకు సదరు కంపెనీ వారు లీజు తీసుకున్న స్థలంలో వేసిన షెడ్‌లో ఉంటూ పనులు చేస్తున్నారని వారు చెప్పారు. వీరిలో చత్తీస్‌గడ్ రాష్ట్రం లోని రాయఘడ్‌కు చెందిన భార్య,భర్తలు కుమార్‌సిదార్, లక్ష్మీన్‌సిదార్‌లు కూడా కూలీలుగా పని చేస్తున్నారని వారు చెప్పారు. కాగా ఈ నెల 18వ తేదీ రాత్రి ఆదివారం భర్త కుమార్‌సిదార్ మద్యం త్రాగిన మైకంలో భార్య లక్ష్మీన్‌సిదార్ భోజనం వండలేదనే విషయమై గొడవ పడి, భార్య లక్ష్మీన్‌సిదార్‌ను కొట్టి నెట్టి వేయడంతో క్రింద పడటంతో తలకు గాయమైందని వారు చెప్పారు. మరుసటి సహచర కూలీల సహాయంతో భార్య లక్ష్మీసిదార్‌ను వైద్యం కోసం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తీసుకువచ్చారు. ఆతర్వాత మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు భార్య లక్ష్మీసిదార్‌ను తరలించి వైద్య చేయించి అదే రోజు రాత్రి తిరిగి ఇంటికి తీసుకు రాగా మృతి చెందిందని పోలీసులు చెప్పారు. ఇందుకు సంభందించి భర్త కుమార్‌సిదార్‌ను పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేసిన అనంతరం రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ కేసు నమోదు చేసి ధర్యాప్తు నిర్వహించారు.

### అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 10 మందికి జరిమానా

కొత్తగూడెం లీగల్, మే 21 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 10 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ కథనం ప్రకారం వాహనాలు నడువుతుండగా ముగ్గురు (3) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు అతను నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మిదేవిపల్లి ఎస్.హెచ్. ఓ. జి. రమణారెడ్డి కథనం ప్రకారం ముగ్గురు (3) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మ్మధ్య త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ. ఐ. జీవనరాజ్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా నాల్గురు(4) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

# గర్భిణీ స్త్రీలు ప్రీఎక్లాంప్సియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-గైనకాలజీ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ డా.జయభారతి**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

గర్భిణీ స్త్రీలు ప్రీఎక్లాంప్సియా (గుర్రపువాతం) అనే ప్రమాదకరమైన వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని గైనకాలజీ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ డా.జయభారతి బుధవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ ప్రీఎక్లాంప్సియా దినం సందర్భంగా ఆ వ్యాధి గర్భిణీ మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ వ్యాధి వలన రక్తపోటు పెరగడం, ఫిట్స్ రావడం జరుగుతుందని, దీంతో తల్లికి, కడుపులోని బిడ్డకు ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుందని తెలియజేశారు. ముందుగా ఎక్కువగా బరువు పెరగడంతో మొదలవుతుందని, కాళ్ళవాపు రావడం, రక్తపోటు పెరగడం జరుగుతుందని, ఈ దశలో సరైన వైద్యం అందకపోతే ఫిట్స్ వస్తాయని, కిడ్నీలు దెబ్బతింటాయని, కళ్ళు కనిపించవని పేర్కొన్నారు. మనదేశంలో ప్రీఎక్లాంప్సియా వల్లే ఎక్కువగా మాతా శిశు మరణాలు సంబవిస్తున్నాయని, ఈ వ్యాధిని కరికట్టాలంటే ప్రతి గర్భిణీ క్రమం తప్పకుండా బీపీ చూపించుకోవాలని, కాళ్ళు వాపులు ఉన్నవారు వెంటనే వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. 11 -14 వారాల సమయంలో ప్లేసెంటల్ గ్రోత్ ఫాక్యరీ (పీఎల్‌జీఎఫ్) అనే రక్త పరీక్ష ద్వారా దీనిని ముందుగానే అంచనా వేయవచ్చునని అన్నారు. అదేవిధంగా జెస్టోసిస్ స్కోర్ అనే విధానం వల్ల కూడా ఈ వ్యాధిని ముందుగానే పసిగట్టవచ్చునన్నారు. ప్రమాదం ఎక్కువగా ఉన్న గర్భిణీలు ఆస్ప్రిన్ (టాబ్ ఆస్ప్రిన్), ఎక్కువ మోతాదులో కాల్షియం టాబ్లెట్లు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని ఎక్కువ శాతం అరికట్టవచ్చునని అన్నారు. గర్భిణీ స్త్రీలందరూ ఎక్కువగా వైద్యుల పర్యవేక్షణలో ఉండడం వలన ఈ వ్యాధిని చాలా వరకు అరికట్టవచ్చునని సూచించారు. గర్భిణీ స్త్రీల పట్ల కుటుంబసభ్యులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, "మహిళల ఆరోగ్యమే దేశ ఆరోగ్యం" అని ఉద్ఘాటించారు.ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా గైనకాలజీ సొసైటీ సెక్రటరి డా.పద్మావతి ఉన్నారు.

# అహల్యాబాయి హోల్కర్ జయంతోత్సవాలు భద్రాద్రి నుంచి ప్రారంభం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు (మే 21 - మే 31) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి కల్లెం విజయా రెడ్డి భద్రాచలానికి విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని, జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ ... అహల్యాబాయి హోల్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని వివరించారు.అహల్యాబాయి 1725లో జన్మించి, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సంస్థానాన్ని మూడు దశాబ్దాల పాటు ధర్మపరంగా పరిపాలించిన గొప్ప రాణి అని, ఆమె మహేశ్వ ర్‌ను రాజధానిగా చేసి దేవాల యాల పునరుద్ధరణ, నదీ పరిరక్షణ, మహిళా శక్తికి ప్రాధాన్యం, పౌరుల సంక్షేమం వంటి పలు రంగాల్లో శాశ్వత సేవలు అందించారన్నారు. రాజకీయం అనేది సేవగా భావించి, ధైర్యంగా పాలించిన అహల్యాబాయి జీవితాన్ని ప్రతి మహిళ, ప్రతి నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, మహిళా మోర్చా జిల్లా కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, కో కన్వీనర్లు గూడ విజయ, ముక్కెర కోటేశ్వరి, మహిళా మోర్చా నాయకులు కవిత, సునీత, బీజేపీ నాయకులు పసుపులేటి నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, పి.ఉపేంద్ర, డి.వెంకటేశ్వరరావు, ఎమ్.భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాలతో తెలంగాణ రైతాంగం మార్చినందుకా కేసీఆర్‌పై కక్ష్యసాధింపు ?

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కాళేశ్వరం జలాలతో తెలంగాణ రైతాంగం రాత మార్చినందుకా కేసీఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పూనుకుంటున్నారా అంటూ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు లంక శివ, వాగే కృష్ణలు బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రశ్నించారు. కడుపు నిండా కరెంటు ఇచ్చి, సాగునీటితో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసినందుకా ఈ నోటీసులు పంపారా అని,మండే ఎండల్లోనూ వాగుల్లో నీళ్లు పారించి వ్యవసాయంలో తెలంగాణ ను నెంబర్ వన్‌గా కేసీఆర్ నిలిపారని అన్నారు. భూముల ధరల్లో పెరుగుదలకు కారణం ఆయన కేసీఆర్‌పై నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని, కాళేశ్వరం కమిషన్ నోటీసులు కాదు.. ముమ్మాటికీ రాజకీయ కమిషన్ నోటీసులే అని,కాళేశ్వరంతో కేసీఆర్ సాధించిన కీర్తిని ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. దీనిని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం తరుపున ఖండిస్తున్నామని తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రం ప్రజలు సరైన గుణపాఠం చెపుతారని జోష్యం చెప్పారు.

# నేడు డయల్ ఆర్టీసీ డీఎం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం ఆర్టీసీ డిపో నందు గల సమస్యలను తెలుసుకోవడానికి గురువారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు, ప్రజలు తమ సమస్యలను, సూచనలను తెలియజేయడానికి ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్ నెంబర్ :9959225960ను సంప్రదించి తెలపాలని కోరారు.

# టీటీడీ మన గుడి ద్వారా పూజలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉభయ జిల్లాల కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు మన గుడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే అభిషేకాలు, తమలపాకుల పూజ, హనుమత్ విశిష్ట ప్రవచనాల నిమిత్తం రూ.3,336ల చెక్కును లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య, ఆధ్యాత్మిక కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ద్వారా ఆలయ కమిటీ వారికి బుధవారం చెక్కును అందజేశారు. ఎంపిక కాబడిన లక్ష్మీనగరంలోని దేవాలయం, భద్రాచలంలోని శ్రీరామభక్త ఆంజనేయస్వామి వారి దేవాలయంలో టీటీడీ మన గుడి ద్వారా చెక్కులు అందజేస్తున్నట్లు పిలకా నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మన గుడి టీటీడీ హనుమాన్ జయంతి పోస్టర్‌లను ఆవిష్కరించారు. గురువారం హనుమద్ జయంతి సందర్భంగా ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం, టీటీడీ కళాకారులచే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, పలువురు గ్రామస్తులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా త్రినాధరెడ్డి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా కంద్రపు త్రినాధరెడ్డి నియమితులయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా కాగితాల త్రినాథ్ రెడ్డి, కారం చిన్నయ్య, కొరస కామయ్య, మోతుక్కూరి రాధా, ప్రధాన కార్యదర్శిగా కుందవరపు పవన్ కుమార్, పొందుగల అంజిరెడ్డి, సెక్రటరీగా పలికల రుక్మిణి కుమారి, డేగల సురేష్, జూపల్లి స్వరూప, కొరస గంగరాజు, ట్రెజరర్‌గా సామినేని ప్రవీణ్‌లను నియమించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి మరియు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికు ధాన్యవాదాలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరరంగ కృషి చేస్తూ పాత కొత్త నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోతూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ బాధ్యత రావడానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజధర్మ, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.




# భద్రాద్రి రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం భారీగా విరాళాలు సమకూరాయి. ముం దుగా విశాఖపట్నంకు చెందిన గుబ్బల సురేంద్రనాథ్, అనురాధ దంపతులు రూ.లక్ష విరాళం అందజేయగా, విశాఖపట్నంకు చెందిన గవిరెడ్డి కస్తూరి నాయుడు దంపతులు రూ.1,00,016ల విరాళం, కృష్ణా జిల్లా పైడికొండలపాలెంకు చెందిన తాళ్ళూరి శ్రీయదత్త రూ.2,50,000ల విరాళాన్ని దేవాలయ అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా విరాళాలను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# సాయినాధునికి డోలక్ హార్మోనియం వితరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణ ంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల శ్రీసాయినాధునికి మందిరానికి స్థానిక వ్యాపారస్తుడు కోళ్ళ శ్రీను రూ.30వేల విలువ గల డోలక్ హార్మోనియంను బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ... ప్రతి గురువారం మధ్యాహ్నం, సాయంత్రం హారతి సేవల సమయంలో వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. అనంతరం దాతను ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు శ్రీరామ్‌శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ పర్ణశాలలో 6 నుంచి 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. విద్యార్థులకు యోగ, ఆటలు, కరాటే, కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కార్యక్రమాలు నిర్వహించామని, ఈ సమ్మర్ క్యాంపులో 60 మంది విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఎం ఏ.జే.ప్రభాకర్, ఉపాధ్యాయులు ఎం.శ్రీధర్, కరాటే శిక్షకుడు వెంకటేష్, నృత్య టీచర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**- ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్**




**రుద్రంపూర్, మే 21 – ప్రభాతవార్త:**

కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ. ఎన్. టీ.యూ. సి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు అన్నారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ అండ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా త్యాగరాజన్ మాట్లాడుతూ... సింగరేణి మేనేజ్మెంట్ ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధన సర్కులర్ పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. డిపార్ట్మెంట్, కోల్ బ్రాంచ్, స్టోర్స్ , రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ ముఖ్యమైన పోస్టుల్లో పనిచేసే ఉద్యోగులు కనీసం నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసినప్పుడే బదిలీకి అర్హులు కావాలన్న నిబందన, ఈ కీలక పోస్టుల్లో ఇప్పటికే పనిచేసిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదన్న నిబంధ న పర్మనెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం మూడు సంవత్సరాలు సర్వీస్ నిబంధన, ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కి అవకాశం ఇవ్వడం మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు 10 సంవత్సరాలలోపు సంబంధిత ఏరియాలో పనిచేసిన అనుభవం ఉండకూడదు అన్న నిబంధన ఇవన్నీ సింగరేణి చరిత్రలో కఠినంగా ఉన్నాయన్నారు. ఈ విధానాలు ఉద్యోగులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేగాక ఈ నిబంధనలు సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని కార్మికుల మనోభావాలను గౌరవించకుండా గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్కులర్ ను ఐఎన్టీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్‌తో పాటు జనరల్ సెక్రెటరీ కె. ఆల్బర్ట్, కేజీఎం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎం. డి. రజాక్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు ఎస్. పీతాంబర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పోశం శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరి ఎస్. కే. గౌస్, సీనియర్, ఎస్ అండ్ పీ.సి. పిట్ సెక్రటరీ జల్లారపు శ్రీనివాస్, సీనియర్ ఐఎన్టీయూసీ నాయకులు ఎస్.మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని విద్యాభివృద్ధికి తోడ్పడాలి..

**- డీఈవో వెంకటేశ్వరచారి**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 21 – ప్రభాతవార్త:**





ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాల పెంపుదలతో పాటుగా పాఠశాల విద్యాభివృద్ధి, విద్యార్థుల నమోదు, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి మొదలగువాటికి కృషిచేసి జిల్లాను విద్యారంగంలో ముందు వరుసలో నింపాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి అన్నారు. జిల్లా విద్యాశిక్షణా కేంద్రం, కొత్తగూడెంలో జరుగుతున్న ఐదు రోజుల ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణలో భాగంగా రెండవ రోజు శిక్షణా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగం డిజిటలీకరణ వైపుగా ముందుకు పోతున్నదని, కావున విద్యారంగంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకుని మంచి నాయకత్వ పటిమతో ముందుకు వెళుతూ ఉండాలని, నూతన అంశాలను నేర్చుకోవడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు వినియోగించుకోవాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సనల్ చెప్పే అంశాలను శ్రద్ధగా విని నోట్స్ రూపంలో రాసుకొని తదుపరి పాఠశాలకు వెళ్లిన తర్వాత వాటిని సరైన రీతిలో ఆచరించి పాఠశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర సమన్వయకర్త, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, రిసోర్స్ పర్సన్లు ఆనందకుమార్, మీరా సాహెబ్, విజయబాబు, బాబూలాల్, జిల్లాలోని అందరూ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, రీబితీజు మరియు గీళిళీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈనెల 24వ తేదీన ముగియనున్నదని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి తెలిపారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

**- అందజేసిన డీఈవో వెంకటేశ్వరచారి**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 21 – ప్రభాతవార్త:**






జిల్లా విద్యాశాఖ రాబోయే విద్యాసంవత్సరం 2025-26 విద్యా సంవత్సరానికి గాను బడుగు తెరిచే నాటికి విద్యార్థుల చేతుల్లో పాఠ్య పుస్తకాలు ఉండేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖా చర్యలు ముమ్మరం చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు బుధవారం డీఈవో వెంకటేశ్వరచారి పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాత కొత్తగూడెంలోని పుస్తక నిల్వ గోదాం నుంచి రెసిడెన్షియల్ పాఠశాలలకు , గురుకులాలకు, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు, వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు, మండల విద్యా వనరుల కేంద్రాలకు అక్కడ నుంచి పాఠశాలలకు చేరవేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు 5,08,400 పాఠ్య పుస్తకాలు అవసరం ఉండగా ఇప్పటి వరకు 4,01,875 పుస్తకాలు జిల్లాకు చేరినట్లు వివరించారు. మే నెల చివరి వారం వరకు అన్ని పుస్తకాలను పంపిణీ చేసే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# టిజెఎఫ్ రజతోత్సవం పోస్టర్ ఆవిష్కరణ..

**కొత్తగూడెం టౌన్, మే 21 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని టీ జే డబ్ల్యూ యూ (టీ జే ఎఫ్)జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కల్లోజీ శ్రీనివాస్, కాగితపు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం క్లబ్ లో టీ జే ఎఫ్ రజతోత్సవ పోస్టర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 31 న హైదరబాద్ లోనీ జలవిహార్ లో ఖిజర్నలిస్టు జాతర ఖి రజతోత్సవ సభ ను నిర్వహించుకొనున్నట్టు, ఈ సభ కు జిల్లా నలుమూలల నుంచి కార్యక్రమానికి హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు న్యాయమైన డిమాండ్ అని తెలిపేందుకు ఢిల్లీ కి సైతం వెళ్లి వాణిని వినిపించని గుర్తు చేశారు. టీ జే ఎఫ్ రజతోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుదామనన్నారు. ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, ట్నెజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిజెఎఫ్ యూనియన్ సభ్యులు , వివిధ పత్రికల రిపోర్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో హనుమజ్జయంతి పూజలు ప్రారంభం

**కొత్తగూడెం టౌన్, మే 21 – ప్రభాతవార్త:**



దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో వేంచేసియున్న విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానములో ఉన్న శ్రీఆంజనేయ స్వామి వారికి బుధవారము నుండి శుక్రవారము వరకు మూడు(3) రోజులు జరుగు హనుమజ్జయంతి మహోత్సవములలో భాగముగా మొదటి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళ వాధ్యములు, మంగళతోరణములు, శ్రీ విఘ్నేశ్వర పూజా, పున్యాహవాచనము, దీక్షాధారణ, రక్షాబంధనము, ఆనంతరము స్వామివారికి విశేష పంచామృతస్నపనము, తమలపాకులతో సహస్రనామార్చన, మల్లెపూలతో సహస్రనామార్చన, శ్రీ షిరిడీ సాయి మహిళామండలి వారిచే 40 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగము మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని, స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# దేశ సమైక్యత సమగ్రతల కోసం బలిదానం అయిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- ఉగ్రవాదాన్ని రూపుమాపాలని ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**పాల్వంచ, మే 21 – ప్రభాతవార్త:**



దేశ సమైక్యత సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని ఇందిరా,రాజీవుల ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల ,కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు రాజీవ్ వారసునిగా ఆయన కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, ళిగితి డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూస్ నాయకులు ళీతి జలీల్ ,కాంగ్రెస్ నాయకులు బద్దికిషోర్, గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై వెంకటేశ్వర్లు ఉండేటి శాంతి వర్ధన్ పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు కాపా శ్రీను ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి: సిపిఎం

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అధికారులచే పారదర్శకంగా జరగాలి**

**- అనర్హులను తొలగించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**

**- రెవిన్యూ ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి అధికారులే పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక చేపట్టి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండ, గుర్రాయిగూడెం, సీతాయిగూడెం, గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు రెవెన్యూ, ఎంపీడీవో, కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మార్వో, ఎంపీడీవో, కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెద్దిని వేణు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీలు గ్రామాల్లో లబ్ధిదారులు ఎంపిక చేపట్టిందన్నారు. కానీ ఇందిరమ్మ కమిటీలు కేవలం వారి బంధువులకు, కాంగ్రెస్ నాయకుల పేర్లను మాత్రమే పరిగణములోకి తీసుకొని మిగతా వారికి మొండిచేయి చూపిస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్లు లేక అవస్థలు పడుతున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల వల్ల అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు దక్కటం లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి, ప్రభుత్వ అధికారులచే పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక చేపట్టి అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులు అందరితో కలిసి విడతలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కాకా సీత, మిరియాల మోహన్ రావు, రాయి రాజా, దాసరి సీతారాములు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గుర్రం వెంకన్న, భేతి వంశీకృష్ణ, దాసరి మధు దాసరి వెంకటేష్, దాసరి మేరమ్మ, కంచర్ల పుల్లమ్మ, బేతి సీత, బేతి మల్లేశ్వరి, లావణ్య, మంజు, ఆకుల నరసింహ, ఆకుల రాములు, జక్కుల శేషమ్మ, పిల్లి శిరోమణి, కొండపల్లి లక్ష్మి, చీమల పాపారావు, బేతి దాసు, ఎలమందల భవాని, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి

**- చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**చుంచుపల్లి, మే 21 – ప్రభాతవార్త:**



చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం సాయంత్రం ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్



సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సై ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల నియంత్రించాలి

**- డీఈవోను కలిసిన బీఆర్ఎస్వీ నాయకులు**

**పాల్వంచ, మే 21 – ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా అధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పాల్వంచ బిఆర్ఎస్వి అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ అందజేశారు. అనంతరం అధికారితో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఫీ రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రైవేటు స్కూల్స్ ఫీజులు నిర్ణయం చేస్తామని మరియు ప్రైవేటు విద్యారంగంలో ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ప్రమాణాలను మరియు నాణ్యతను పెంపొందించే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టాలకు సవరణలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం లోకి వచ్చి ఏడాదిన్నర కాలం పూర్తయినప్పటికీ కూడా విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు మరియు నోట్ బుక్కులు కూడా పాఠశాల వద్ద కొనాలని నిబంధనలు పెడుతూ అధిక రేట్లకు అమ్ముతున్నారని ఈ విద్యా సంవత్సరంలో అయినా విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తారని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు ప్రైవేటు విద్యారంగ సంస్థలు అనే చక్రం కింద పడి పేద మధ్యతరగతి విద్యార్థులు మరియు వారి కుటుంబాలు నలిగిపోతున్నాయని ఈరోజుల్లో ప్రైవేటు విద్య అంటేనే సాధారణ ప్రజలకు అసాధ్యంగా మారిందని కావున తక్షణమే ఈ యొక్క సమస్యలను ప్రభుత్వం మరియు విద్యాశాఖ పరిష్కరించాలని డిమాండ్ చేశారు సానుకూలంగా స్పందించిన అధికారులు చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రామ్ మెహతాబ్ సైఫుల్ల పండు నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవకు తార్కాణం కాల్వ నాని...

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ, మే 21 – ప్రభాతవార్త:**

"మానవసేవే మాధవసేవ" కు తార్కాణం కాల్వ నాని అని రాష్ట్ర ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని అగాపే మానసిక చెవిటి మూగ పాఠశాల కరస్పాండెంట్ కాల్వ విద్యాసాగర్ (సాగర్) (నాని) ఇటీవల మరణించారు. బుధవారం కాంట్రాక్టర్స్ కాలనీ ఆయన స్వగృహంలో జ్ఞాపకార్థ కూటమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో కొత్వాల మాట్లాడుతూ విధి వంచితులైన వికలాంగులకు సేవతోనే మానవ జన్మకు సార్థకత లభిస్తుందన్నారు. కాల్వ నాని పేద ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని ఆయన కుటుంబ సభ్యులకు కొత్వాల సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని సతీమణి త్రిసోలైట్, కుమారుడు కాల్వ సూరజ్, కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, కందుకూరు రాము, బండి నాగరాజు, పులి సత్యనారాయణ, పరిమితి శివ తదితరులు పాల్గొన్నారు



# దేశంలో సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్ గాంధీ..

**- రాజీవ్ వర్ధంతి వేడుకలో మల్లు నందిని విక్రమార్క..**



మధిర మే 21 ప్రభాతవార్త : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి నేటి యువతకు మార్గదర్శకులుగా నిలిచారని అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేశవభవన్లో మండల పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తాల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందిని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అన్నారు. అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు రంగా హనుమంతరావు పాటిబండ్ల సత్యంబాబు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ ,దార బాలరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మొండి తోక సుధాకర్ రావు, తలుపు వెంకటేశ్వర్లు, బాజీ, బుల్లెద్దు రాజేంద్ర, చక్రి వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి...

- గ్రామాల్లో తిరిగే ఏజెంట్ దగ్గర విత్తనాలు కొనుగోలు చేయొద్దు
- లైసెన్సు కలిగిన డీలర్ల దగ్గరనే విత్తనాలు కొనుగోలు చేయాలి
- విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరి తీసుకోవాలి..




చింతకాని ప్రభాతవార్త మే 21: మండలంలో నకిలీ విత్తనాలు పట్ల రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని, సీడ్స్ లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారినీ ఎస్ మానస తెలిపారు మండల కేంద్రమైన చింతకానిలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్నలు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు కచ్చితంగా బిల్లులు తీసుకోవాలన్నారు అంతేకాకుండా ఖచ్చితంగా బిల్లులు పై రైతు సంతకం ఉండాలని వాటిని పంట కాలం పూర్తయ్యే వరకు రైతు భద్రంగా దాచుకోవాలన్నారు గ్రామాల్లో తిరిగే విత్తనా ఏజెంట్ లు దగ్గర ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలు కొనుగోలు చేయొద్దని అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొనవద్దని రైతులకు సూచించారు ఎవరైనా విడిగా విత్తనాలు అమ్మినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించగలరని ఆమె విజ్ఞప్తి చేశారు

## అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న తాసిల్దార్పై చర్యలు తీసుకోండి

- కలెక్టర్కు ఫిర్యాదు
- ఇసుకసురుల నుండి మూడు లక్షల లంచం తీసుకుందని ఫిర్యాదులో ఆరోపణ
- అక్రమ ఇసుక రవాణాకు రోడ్డు నిర్మాణానికి తాసిల్దార్ అండదండలు
- ఎన్ఎస్పి భూములను సైతం ఇసుక అక్రమ రవాణా దారులకు అప్పగించిన తాసిల్దార్





ముదిగొండ ప్రభాతవార్త : ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికీ వీటికి భిన్నంగా కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇసుక అక్రమ రవాణా దారులతో చేతులు కలిపి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా చేస్తున్నారు. ఇటువంటి సంఘటన ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో చోటు చసుకుంది పెద్దమండవ మున్నేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కయలుగా నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది అక్రమ రవాణా చేయడానికి గ్రామంలో నుండి ఇసుక ట్రాక్టర్లు ఎదురు రావడం ఇబ్బందిగా ఉందని అక్రమ ఇసుక రవాణా దారులు ఊరు చివర నుండి ఎన్.ఎస్.పి. కాలువను గుర్తించి ఎలాగైనా ఎన్.ఎస్.పి. కాలువ మీద నుండి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సుమారు 200 ట్రాక్టర్లు గాను ఒక్కొక్క ట్రాక్టర్కు మూడు వేలు చొప్పున వసూలు చేసి తాసిల్దార్ కి రెండు లక్షల రూపాయలు రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అక్రమ ఇసుక రవాణా దారులు కోరినట్టుగా ఫిర్యాదుదారుడు గ్రామస్తులు బలంగా ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలకు తగ్గట్టుగా తాసిల్దార్ వ్యవహార శైలి కూడా చర్చిని అంశంగా మారింది అనుకున్నదే తడవుగా తాసిల్దార్ పెద్దమండవ గ్రామాన్ని సందర్శించి ఎన్.ఎస్.పి. భూమి మీద నుండి ఇసుకాసురులను రోడ్డు పోసుకోమని 50 మంది సమక్షంలో చెప్పటంతో ఇసుకాసురులు రెచ్చిపోయి పట్టా మరియు ఎన్.ఎస్.పి. భూముల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇదేమిటని అడిగిన వారిపై దౌర్జన్యానికి దిగి ఇసుకాసురులు ఇటీవల కాలంలో ఒకతని తల పగలగొట్టారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం కోసం ఏర్పాటు చేయబోయే రోడ్డు నిర్మాణం కోసం తాసిల్దార్ తన పరిధిని దాటి ఒక అడుగు ముందుకేసి ఎన్.ఎస్.పి. భూములు అని తెలిసిన ఇసుకాసుర్లకు మద్దతుగా మాట్లాడటం ఏమిటని మండల ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ ఇసుకను ఆపాల్సిన తాసిల్దార్ వారితో చేతులు కలిపి సామాన్యులపై ఒత్తిడి తీసుకొచ్చి 30 ఏళ్లగా ఉంటున్న ఇళ్ల కాగితాలను చూపించమని అడగటం గమనార్హం. అదే గ్రామానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ తాసిల్దార్ కి ఇసుకసులకు మధ్యవర్తిత్వం చేస్తున్నాడని ఇసుక కోసం కోపన్ ఇవ్వాలన్న ఓపెన్ మీద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వీటన్నిటిని చూసి అనుభవిస్తున్నటువంటి బాధితులు ఎన్.ఎస్.పి. అధికారులను కలవగా మా భూముల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఎవరికి అధికారం లేదని బాధితులకు తెల్చి చెప్పారు. అయినా ఇసుకసురులు తమ వెనకున్న వారిని చూసి అక్రమ ఇసుక దారులు దాదులకు దిగడంతో చేసేది ఏమీ లేక ప్రజావాణిలో కలెక్టర్కు లిఖితపూర్వకంగా తాసిల్దార్ మరియు ఎన్.ఎస్.పి.అధికారులపై బాధితులు ఫిర్యాదు చేశారు.తమపై వచ్చిన అభియోగాన్ని కప్పిపుచ్చుకోవడానికి అక్రమ ఇసుక రవాణా దారులను కలెక్టర్ దగ్గరకు పంపిస్తున్నట్టుగా సమాచారం.ఎన్.ఎస్.పి. భూములు అని తెలిసి కూడా రోడ్డు నిర్మాణం చేపట్టమన్న తాసిల్దార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోమని గ్రామ ప్రజలు అర్జీదారుడు కోరినట్టుగా సమాచారం.






## 108 అంబులెన్స్లో ప్రసవం

**- తల్లి బిడ్డ క్షేమం**



మధిర మే 21 ప్రభాతవార్త : పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ ని ఆస్పత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్స్ లో ప్రసవించింది. బుధవారం జరిగిన ఈ అంశానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర మండలం మహాదేవాపురం గ్రామానికి చెందిన పి.స్రవంతి (23)కి బుధవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో హుటాహుటిన మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువచ్చారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యుడు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ క్రమంలో గర్భిణీని 108 అంబులెన్స్ లో ఖమ్మం తీసుకువెళ్తుండగా బోనకల్ దగ్గరలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది అంబులెన్స్ పక్కన పెట్టి 108 నిలీగి రామయ్య పైలట్ మణికుమార్ ఆశ వర్కర్ సహాయంతో డెలివరీ చేశారు. స్రవంతి ఆడపిల్లకు జన్మనిచ్చింది .తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు ప్రసవం అనంతరం స్రవంతిని మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రామయ్య పైలట్ మణికుమార్ ని స్రవంతి కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఆడపిల్లలని దేవతల చూసి.. ఆదరించాలి...

- ఆడపిల్ల లేకపోతే సృష్టి లేదు
- మా ఇంటి మణిదీపంలో డీపీఓ వెల్లడి

చింతకాని ప్రభాతవార్త మే 21:



ఆడపిల్లని దేవతల చూసి ఆదరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత పేర్కొన్నారు మండల పరిధిలోని తిమ్మినేని పాలెం అంగనవాడి సెంటర్లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బాలిక తల్లిదండ్రులను బంధువులను బుధవారం సన్మానించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిపి ఓ ఆశలత మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల పుడితే ఆదరించాలని వారు అన్నారు ఆడపిల్లలేనిది సృష్టి లేదని ప్రతి ఒక్కరు ఆడపిల్లల్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు ఆడపిల్ల పుడితే కడుపులోనే చంపేస్తున్న పరిస్థితులు సమాజంలో మనం ఎన్నో చూస్తున్నామని అలాంటి ఘటనలకు ఎవరు పాల్పడకూడదన్నారు ఆడ పిల్ల లేనిది సృష్టి లేదని అలాంటి ఆడపిల్లల్ని మనం భారంగా భావిస్తే ఈ భూమ్మీద మానవ మనగడే కాలగర్భంలో కలిసిపోతుందన్నారు భూమ్మీద మనుషులు ఎవరు కనిపించరన్నారన్నారు అనంతరం కూచిపూడి నాగేశ్వరరావు నిర్మల,తోట సునీల్ సుష్మ దంపతులు ఆడపిల్లకు జన్మనిచ్చినందుకుగాను వారిని శాలువతో సత్కరించి సర్టిఫికెట్ సర్టిఫికెట్ అందించి అభినందించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ శివమ్మ ఈ ఓ ఆర్ డి ఎండి ఫర్హిన్ కైసర్ సువర్వైజర్ పద్మావతి ఏఎన్ఎంలు బి రాజ్యం రేణుక అంగన్వాడీ టీచర్లు కుంభ అరుణ అంగన్వాడి హెల్పర్ షేక్ కరిష్మా ఆశా కార్యకర్తలు లక్ష్మీ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్యా తండా కార్యదర్శి ఎక్కడ.....?

**కార్యదర్శి కనబడడం లేదు అంటూ గ్రామస్తులు ఆరోపణలు**

**పంచాయతీని పక్కనపెట్టి ఇంటికే పరిమితమైన మహిళా కార్యదర్శి**

**రోజులు గడుస్తున్న గ్రామా ల్లోనికి వెళ్ళని చెత్త ట్రాక్టర్**

**కార్యదర్శి పని తీరుపై గ్రామస్తుల నిరసన**

**గ్రామపంచాయతీని గాడిలో పెట్టాలని ఉన్నత అధికారులను వేడుకుంటున్న గ్రామస్తులు**






**చంద్రుగొండ ప్రభాతవార్త**

మండలంలోని కొందరు పంచాయతీ కార్యదర్శులు తమ తీరును మార్చుకోవడం లేదు అని ఆరోపణలు వస్తున్నాయి. మండల స్థాయి అధికారులు మందలించిన వారి పని తీరులో ఏ మాత్రం మార్పు కనబడకపోవడం సంగతి ప్రక్కన పెడితే పంచాయతీ కార్యదర్శులు కొందరు పంచాయితీ విధులను పక్కనపెట్టి ఇంటికే పరిమితమైన ఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయి. అందులోనే భాగంగానే మండల కేంద్రంలోని వెంకట్యా తండా గ్రామ కార్యదర్శి ఎక్కడ... ? కార్యదర్శి కనబడడం లేదు...? అంటూ గ్రామస్తులు బహిరంగ ఆరోపణ చేస్తున్నారు . గ్రామస్తులతో పాటు పంచాయతీ సిబ్బంది మాజీ వార్డు నెంబర్ ఆఖరికి ఆ గ్రామంలో మాజీ సర్పంచ్ తో సహా అందరూ కార్యదర్శి పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ప్రభాతవార్త వెంకట్యా తండా గ్రామపంచాయతీని పరిశీలించిగా ఆ గ్రామంలో ఎవరిని మందలించిన కార్యదర్శి కనబడటం లేదు . ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారు ఎవరికీ తెలియదు అసలు వస్తారు లేదో కూడా తెలియదు. పంచాయితీని కార్యదర్శి పట్టించుకోకపోవడం తో గ్రామంలో ఎక్కడ చూసినా ఇండ్ల ముందు చెత్త బస్తాలే దర్శనమిస్తున్నాయి . పంచాయతీ సిబ్బందిని అడిగితే మేము ఏమి చేయాలి ట్రాక్టర్లులో డీజిల్ లేదు మేమేమి చేయాలి అంటూ చెప్పుకొస్తున్నారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందన్నారు అదేవిధంగా మురికి కాలువలు క్లీన్ చేయకపోవడంతో రోడ్లమీద బురద నీరు చేరి ప్రజలు తిరిగేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు వర్షాకాలం అయితే తిరిగి అందుకు వీలు లేకుండా మోకాళ్ళ లోతు నీరు రోడ్లపై చేరి నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకి రోడ్లపై బురద నీరు చేరి దుర్వాసన వస్తుందన్న విషయం చెప్పేందుకు కార్యదర్శి కనపడటం లేదని పలువురు బురదలోనే దిగి నిరసన తెలిపారు. ఆఖరికి పంచాయితీ లో పని చేస్తున్న పంచాయతీ సిబ్బందికి తెలిపిన మేడం సమయానికి రావడం లేదు మేమేం చేయాలంటూ చెప్పుకోస్తున్నారంటూ తెలియజేశారు . ఇకపోతే కార్యదర్శి కనబడటం లేదు అనే అందుకు వెంకట్యా తండా నుండి వంక నెంబర్ , కరిశీల బోరడు గ్రామాలలో ఎవరిని అడిగిన కార్యదర్శి కనబడడం లేదు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు . కార్యదర్శి అయితే మాకు కనబడడం లేదు అంటూ ప్రభాతవార్త ముందు వారి ఆవేదన ను వేల్ల పోసుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తున్న సందర్భంగా కార్యదర్శి సమయానికి కార్యాలయానికి రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

**-ఒక్కరోజు అయినా కార్యదర్శి కనబడలేదు గ్రామస్తురాలు.. ఈరి**

పంచాయతీ కార్యదర్శి కనబడడం లేదు పంచాయతీని పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తూ రోడ్లపై మురుగు నీరు చేరి దుర్వాసన రావడంతో ఆ రోడ్లమీద వెళ్లకుండా తమ ఇంట్లో నుండే ప్రజలు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.

**-పాత మేడం వచ్చేది కొత్త మేడం రావడం లేదు ...గిరీష్**

గ్రామపంచాయతీలో గతంలో పనిచేసిన కార్యదర్శి అయిన అప్పుడప్పుడు కనిపించేది ఇప్పుడు వచ్చిన కొత్త కార్యదర్శి అయితే గ్రామంలోనికి వచ్చేది లేదు కనబడటమే లేదు పంచాయతీని పట్టించుకోకపోవడంతో రోడ్ల మీద నీరు చేరి దుర్వాసన వస్తుంది. ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని పంచాయితీ అధికారుల నుండి ఎమ్మెల్యే వరకు చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు.

**-కార్యదర్శి పంచాయతీని పట్టించుకోవడం లేదు... కబీర్**

గ్రామంలో చెత్త పేరుకు పోయి మురుగు కాలవలో నీరు చేరి రోడ్లపై వచ్చిన పట్టించుకోవడం లేదు కార్యదర్శికి అయినా చెబుదాం అనుకుంటే ఆమె ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు అసలు వస్తారు లేదు కూడా తెలియట్లేదు అన్నారు.

**-వారానికి ఓ రోజు వస్తారు.. మాజీ వార్డ్ నెంబర్**

సెక్రెటరీ వారానికి ఒక్కరోజు లేక రెండు రోజులు వస్తారు. ఒకవేళ వచ్చిన కార్యాలయంలోనే ఉండి వెళ్తారు గ్రామాల్లోనికి వెళ్ళరు అందుకే ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయింది చూస్తే మీకే అర్థమవుతుంది.

**-మేడం ప్రతిరోజు వస్తారు కానీ...10:00 గం తర్వాతనే పంచాయతీ సిబ్బంది లేరు**

మా మేడం ప్రతిరోజు వస్తారు కానీ 9:30 నుండి 10 తర్వాతనే వస్తారు. పంచాయతీ లో నలుగురం వర్కర్లం ఉన్నాము. ఈరోజు నేను ఒక్కడినే ఉన్న మిగిలిన వారు ఒకరు తిరుపతి వెళ్ళగా మరొకరు ఆసుపత్రికి వెళ్లారు ఇంకొకరు రాలేదు నేను మాత్రం ఉదయాన్నే వచ్చి ఆఫీస్ ముందే కూర్చున్న . పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రం డీజిల్ లేక వారం రోజులు గడుస్తుంది అందుకే ట్రాక్టర్ ని పక్కన పెట్టి ఉంచాము అని తెలిపారు .

**-కార్యదర్శి కనబడడం లేదనే మాట వాస్తవమే....గ్రామ మాజీ సర్పంచ్ బాలాజీ**

మా పదవీకాలం అనంతరం గ్రామపంచాయతీలో ఏమి జరుగుతుందో తెలియడం లేదు ఎవరు వస్తున్నారో ఏమి చేస్తున్నారో తెలియదు అడిగేవారు లేకపోవడంతో కార్యదర్శి గ్రామానికి ఎప్పుడు వస్తున్నారు కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుంది అసలే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం సందర్భంగా ప్రజలకి అందుబాటులో ఉండవలసిన కార్యదర్శి సమయానికి కార్యాలయానికి రాకపోవడం కనపడటం లేదన్నట్లు నా దృష్టికి కూడా వచ్చిందని తెలిపారు.

ఇదే విషయంపై పంచాయితీ కార్యదర్శిని ప్రభాతవార్త... వివరణ కోరగా నేను ప్రతిరోజు పంచాయితీ కార్యాలయానికి వస్తున్న కావాలంటే నేను వచ్చిన ఫొటోస్ పంపిస్తా అంటూ వివరణ ఇచ్చా రు.

# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి....

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, మే 21 – ప్రభాతవార్త:**



సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు మరియు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం మరియు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, మరియు డి ఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అక్రమ దందా..!!?

**-అనుమతుల పేరిట అడ్డగోలుగా మట్టి తవ్వకాలు**

**-పాలేరు రిజర్వాయర్ కు పొంచిఉన్న ప్రమాదం**

**-ఒక్క వ్యక్తికే రెండు రకాల అనుమతులు ఇచ్చిన ఐబీ అధికారులు**


**-అధికారులనే బురిడీ కొట్టిస్తున్న వైనం**

**-నేను పొలిటికల్ లీడర్ని..అంతా నా ఇష్టం**

**-ఏదైనా ఉంటే మంత్రి క్యాంపు కార్యాలయానికి రండి చూసుకుందాం**

**కూసుమంచి, మే 21 (ప్రభాతవార్త) :**

అధికారులు ఎక్కడా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించకూడదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక సందర్భాలలో ముక్తకంఠంతో చెబుతు న్నాకూడా కొందరు అధికారులు మంత్రి మాటలను కూడా పె డచెవిన పెడుతున్నారనుటకు చక్కటి తార్కాణం ఈ సంఘటన. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడినని చెలామణి అవుతూ నీటి పారుదల శాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. అధికారులు కూడా పూర్తిస్థాయిలో పరిశీలన చేయకుండా పప్పులో కాలేస్తున్నారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు... కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో మట్టి దందా జోరందుకున్నది. అనుమతుల పేరుతో అర్ధరాత్రి అక్రమ మట్టి దందాకు తెరలేపాడు ఓ ప్రభుద్దుడు. ఇదంతా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకున్ని నేను, ఇక్కడ నా సామ్రాజ్యం అని సంబంధిత అధికారులనే బోల్తా కొట్టించి తప్పుడు అనుమతి పత్రాలు చేతపట్టుకుని అక్రమంగా తాను నిర్మించతలపెట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి పాలేరు రిజర్వాయర్ నుంచి మట్టిని తరలిస్తున్నాడు.




**-రెండు రకాల అనుమతులతో బురిడీ..**

గొల్లపూడి వీరయ్య, తండ్రి అచ్చయ్య.. తాను నిర్మించతలపెట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మట్టి తోలేందుకు నీటిపారుదల శాఖ అధికారులు రెండు రకాల అనుమతులు జారీ చేయడం ఇక్కడ పలు అనుమానాలకు తావిస్తుంది. ముందుగా డీఈఈ రత్నకుమారి మిని ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 800క్యూబిక్ మీటర్ల వైశాల్యం, 300 ట్రిప్పులు తోలేందుకు అనుమతులు జారీ చేయగా, పై అధికారి మరలా అదే వ్యక్తికి వ్యవసాయ భూమిలోకి సర్వే నంబర్ 176 అ, 199/అ/1, 208/ఆ/1, 210/ఆ లలో పాలేరు చెరువునుంచి మట్టి 100ట్రిప్పులు తోలుకునేందుకు అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**-అనుమతులున్నాయంటూ ప్రచారం..**


తాను నిర్మించతలపెట్టిన ఫంక్షన్ హాల్ వ్యాపారం సంబంధమైనది అయినా సదరు వ్యక్తికి అధికారులు రెండురకాల అనుమతులు మంజూరు చేయడం, మట్టి దందాకు ఎంత వత్తాసు పలుకుతున్నారో అర్థమవుతుంది. వ్యవసాయ భూమిలోకి మట్టి తోలుకునేందుకు, కమర్షియల్ భవనానికి మట్టి తోలుకునేందుకు రెండు రకాల అనుమతులు ఉన్నాయంటూ పాలేరు రిజర్వాయర్ నుంచి మట్టి తరలించడంతో గ్రామ స్తులు మండిపడుతున్నారు.

**-అధికారులపై చర్యలు తీసుకోవాలి**

వ్యాపార సముదాయం నిర్మిస్తున్న వ్యక్తికి మట్టి తోలుకునేందుకు రెండు రకాల అనుమతులు జారీ చేసిన నీటిపారుదల శాఖ అధికారులపై మంత్రి పొంగులేటి చర్యలు తీసుకుని, ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చే చర్యలను ప్రోత్సహించే వారిని ఉపేక్షించవద్దని మండల ప్రజలు కోరుతున్నారు.

**-రిపోర్టర్లకు బెందిరింపులు**

తాను పొంగులేటి అనుచరుడిని అని, క్యాంపు కార్యాలయానికి రండి మీ సంగతి చూస్తానని, తాను కన్నెర్ర చేస్తే మండలంలో ఒక్క రిపోర్టర్ కూడా తిరగడని సదరు వ్యక్తి అనుమతులు ఉంటే అర్ధరాత్రి మట్టి తోలడం ఎందుకు..? అని మట్టి తోలకాల వద్దకు వెళ్లిన రిపోర్టర్లపై శివతాండవం చేయడం ఇక్కడ కొసమెరుపు..



# ఆధునిక సౌకర్యాలతో మోడరన్ మార్కెట్

**రూ.155.30 కోట్ల వ్యయంతో నిర్మాణం**

**తుమ్మల కృషితో నెరవేరనున్న రైతుల కల**

**వారం రోజుల్లో శంకుస్థాపనకు సన్నాహాలు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**



ఖమ్మం జిల్లా తో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చే మిర్చి రైతుల కల త్వరలో నెరవేరబోతోంది... ఖమ్మం నగరంలో 15.39 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో షెడ్లు నిర్మిస్తున్నారు ...వచ్చే డిసెంబర్ నాటికి మోడరన్ మిర్చి మార్కెట్ అందుబాటులోకి రానుంది... సువిశాలమైన ఆరు షెడ్లను నిర్మిస్తున్నారు... రోజుకు రెండు లక్షల బస్తాల మిర్చిని ఆయా షెడ్లలో ఉంచవచ్చు... 50 అడుగుల ఇంటర్నల్ రోడ్లు, రైతులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తున్నారు... అందులోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెండు లక్షల మిర్చి బస్తాలు సామర్థ్యం గల గోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తున్నారు.... ఇటువంటి మార్కెట్ దేశంలోనే ఇది మూడవది... రూ. 155.30 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ మార్కెట్ కు వారం రోజుల్లో మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు ... ఖమ్మంలో ప్రస్తుతం ఉన్న మిర్చి మార్కెట్ రైతులకు ఎంత మాత్రం సరిపోవడం లేదు. దీంతో అనేక సందర్భాల్లో మార్కెట్కు వచ్చిన మిర్చి రైతులు నానా అవస్థలు పడటం అణువైతిగా మారింది. కేవలం 70 వేల మిర్చి బస్తాలు మాత్రమే షెడ్లలో ఉంచుకునే అవకాశం ప్రస్తుతం మార్కెట్లో ఉంది. కాగా ఈ మార్కెట్ను అభివృద్ధి చేసి అధునాతన సౌకర్యాలతో మోడరన్ మార్కెట్ నిర్మించేందుకు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం రూ .155. 30 కోట్లు మంజూరు చేయించి ప్రస్తుతానికి మిర్చి మార్కెట్ ఉన్న 12.20ఎకరాల స్థలంతో పాటు ఆ పక్కనే ఉన్న వేర్హౌస్ బిల్డింగులు ఉన్న మరో రెండు ఎకరాల పైచిలుకు స్థలాన్ని కలుపుకొని మొత్తం 15. 39 ఎకరాల స్థలంలో సి విశాలమైన మోడ్రన్ మిర్చి మార్కెట్ ను నిర్మించేందుకు రూపకల్పన చేసి పనులు ప్రారంభించారు. ఇందులో ఆరు షెడ్లు నిర్మాణం చేస్తున్నారు ఒక్కొక్క షెడ్డు దాదాపు 36 గుంటల స్థలంలో విశాలంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ షెడ్ల నిర్మాణం పూర్తి అయితే ఒక్కరోజు రెండు లక్షల బస్తాల మిర్చి మార్కెట్ కు వచ్చిన పూర్తిగా షెడ్లలోకి సర్దుబాటు చేసుకునే సామర్థ్యం ఉంటుంది. ఆరవ షెడ్డు జి ప్లస్ వన్ విధానంలో నిర్మిస్తున్నారు ఈ షెడ్డులో మిర్చి క్రయవిక్రయాలతో పాటు పై అంతస్తులు పరిపాలన విభాగానికి సంబంధించిన గదులు, వాటితో పాటుగా రైతులకు విశ్రాంతి గదులు నిర్మిస్తున్నారు. అదేవిధంగా దడవాయిలు లైసెన్సుడు హమాలీలు కోసం కూడా ఇందులో ప్రత్యేకంగా గదులు కేటాయిస్తున్నారు. రైతులకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే అక్కడే పరిష్కరించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నారు. ఇంత పెద్ద వైశాల్యంలో అత్యాధునికంగా నిర్మిస్తున్న ఈ మార్కెట్ కేవలం మిర్చి కోసం మాత్రమే. ఇందులో నిర్మిస్తున్న కోల్డ్ స్టోరేజీలో 2 లక్షల వరకు మిర్చి బస్తాలను రైతులు నామమాత్రపు చార్జీ చెల్లించి నిల్వ ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. మార్కెట్కు వచ్చిన తర్వాత వర్షాలు కురిసిన మిర్చి తడిసిపోతుందనే భయం రైతులకు అవసరం లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. 5 అడుగుల ఇంటర్నల్ రోడ్లతోపాటు మార్కెట్ చుట్టూ విశాలమైన రోడ్ల నిర్మాణం చేయనున్నారు......

**తుమ్మల కృషితో రైతుల కల నెరవేరబోతోంది.... ఏఎంసీ చైర్మన్..**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఈ ప్రాంత మిర్చి రైతుల కల నెరవేరబోతుందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు తెలిపారు. మోడ్రన్ మిర్చి మార్కెట్ నిర్మాణానికి సంబంధించి విషయాలను ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. 15.29 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ అధునాతన మార్కెట్ భవన సముదాయాలకు వారం రోజుల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తాను మార్కెట్ చైర్మన్ గా ఉండగా రాబోయే మరో 50ఏళ్ల కు సరిపోయే విధంగా మోడ్రన్ మార్కెట్ నిర్మాణం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ విధమైన ఆధునిక మార్కెట్లు దేశంలో ఒకటి నాగపూర్ లో మరొకటి కర్ణాటక మూడవది ఖమ్మంలో నిర్మిస్తున్నట్లు వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా వారికి గిట్టుబాటు ధర అందేలా కృషి చేయడమే ప్రాతిపదికగా తమ కమిటీ పని చేస్తుందని హనుమంతరావు తెలిపారు. రైతు అభివృద్ధి కోసం నిత్యం తపించే మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన తమ మార్కెట్ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అదుపుకునేందుకు వీలుగా ఫైర్ స్టేషన్ ను మార్కెట్ లోనే ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. వచ్చే డిసెంబర్ తర్వాత మార్కెట్కు వచ్చే మిర్చి తడిసే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.




# ,నేటి నుండి పటిష్ట పోలీసు బందోబస్తు

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**



**క్రైమ్ ఖమ్మం మే 21 ప్రభాతవార్త :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ డే సప్లమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు వెల్లడించారు, బుధవారం ఈ మేరకు మార్గదర్శకాలనువిడుదల చేశారు, ఈనెల 22వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 38 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు, ప్రతి కేంద్రం వద్ద ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు 163 సెక్షన్ యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు, కేంద్రాలకు 25 మీటర్ల దూరం వరకు ఐదుగురు నుంచి గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు, ఆయా కేంద్రాలు సమీప ప్రాంతాల్లో పరీక్షల ముగిసే వరకు ఇంటర్నెట్ సెంటర్లో జిరాక్స్ షాపులు స్టేషనరీ తుపాను మూసివేయాలని కోరారు, మీ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీ అన్ని సంఘాల నాయకులు పోలీసులు సహకరించాలని వివరించారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాల నియమించి సమాచారం సేకరిస్తామన్నారు, నిబంధనలు అధికారం చట్టపర చర్యలు ఉంటాయని హెచ్చరించారు,

# సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంలో సమాచార విప్లవానికి పితామహుడని శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి, కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణానంతరం తన 40 ఏండ్ల



వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం పలికారని అన్నారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన కృషి, చేశారన్నారు. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ల రంగాల అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సు ను 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు . యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ మార్గంలో నడవడం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రావర్తి శరత్, మదూరి ప్రసాద్, వామకూరి వెంకటనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కామ అశోక్ , గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్, గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, వేణు, లక్ష్మీ, సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్న, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్, నారాయణ, వాసిం భాయ్, నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ లింగాల రవి కుమార్ దితర నాయకులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా నిలుద్దాం

**టౌన్ ఏసిపి రమణమూర్తి**



**క్రైమ్ ఖమ్మం మే 21 ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా నిలుద్దామని, బక్రీదు, హనుమాన్ జయంతి పండగలను సోదర భావంతో జరుపుకోవాలని నగర టౌన్ ఏసిపి ఎస్ వి రమణ మూర్తి సూచించారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు , బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు, శాంతియుత వాతావరణంలో, పరస్పర మతాలను, గౌరవించుకుంటూ ఈ రెండు పండగల పర్వదినాలను, శాంతి భద్రతలు తలెత్తకుండా, నిర్వహించుకోవాలని కోరారు, ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా , పశువులఅక్రమ రవాణా కట్టడి చేయాలని వివరించారు, ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం, వచ్చే భక్తులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్, పార్కింగ్ ,పోలీసు బందోబస్తు, ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాన్ని వెల్లడించి, పోలీసులు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలకు, తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా సభలు, సమావేశాలు, ర్యాలీలకు ,కచ్చితంగా పోలీసు అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతకల్పించడానికి దోహదపడుతుందని తెలిపారు, నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన, ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా, ప్రజల ఐక్యతను దెబ్బతీయవద్దని పేర్కొన్నారు, సామరస్యానికి భంగం కలిగించే విధంగా, విద్వేషాలు, రెచ్చగొట్టే అసభ్యకర పోస్టులు, పెట్టడం వల్ల ,శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై ,పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్లుగా పెట్టిందన్నారు, యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు మూలంగా, శాంతి పద్ధతుల సమస్యగా మారుతుందని ,మత పెద్దలు యువతనుసమన్వయం చేస్తూ, దిశా నిర్దేశం చేయాలన్నారు, ఏదైనా సమస్య ఉన్న యెడల, సామ రస్యాపరిష్కారానికి, పోలీసు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు, త్వరలో ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్, ఖానాపురం హవేలీ, పోలీస్ స్టేషన్ ల్లో కూడా శాంతి సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారుఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ తాటిపాముల కరుణాకర్, సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మోలానా, మత పెద్దలు పాల్గొన్నారు

# ఆర్ జె సి ఫలితాల్లో త్రివేణి అగ్రస్థానం

**ఖమ్మం విద్యా విభాగం మే 21, ప్రభాత వార్త:** టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ



ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో సాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్స్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కొట్టగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఎమ్మెల్యే పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 21 :**
అశ్వాపురం మండలంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో సుమారు అరవై లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ పర్యటన లో కళ్యాణపురం గ్రామం లో సిసి రోడ్డు, గొల్లగూడెం గ్రామం లో అంగన్వాడి కేంద్రం కు శంకుస్థాపన, అశ్వాపురం ఎస్సీ కాలనీ, బుడుగు బజార్, కాలువ బజారులోని సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ ఎవరికీ ఏ సమస్య వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా భావిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమవుతున్నామని అన్నారు. అనంతరం పలుచోట్ల ఇందిరమ్మ ఇల్లు సమస్యలపై వినతులను స్వీకరించారు. దఫాలుగా వారిగా ప్రతిఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్ఐ రాజకుమార్**




**పినపాక ప్రభాతవార్త మే 21:**
ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఆధునిక సాంకేతిక నైపుణ్యం ఉపయోగించుకొని కొందరు నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొమరం నాగయ్య, మంజుల, రెండు మండలాల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ బదిలీల సర్క్యూలర్‌ను వెంటనే రద్దుచేయాలి

**- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే21 :**




సింగరేణి సంస్థ యాజమాన్యం విడుదల చేసిన అక్రమంగా బదిలీల సర్క్యూలర్‌ను వెంటనే రద్దుచేయాలని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, అక్రమంగా బదిలీల సర్క్యూలర్‌ను విడుదల చేసి కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఈ బదిలీల సర్క్యూలర్‌ను ఐఎన్‌టీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న సర్క్యూలర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచి సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్, చీఫ్‌ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి జయరాజు, మల్లేష్‌యాదవ్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

# మణుగూరులో వైద్యాధికారుల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే21 :**



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎల్.భాస్కర్ ఆదేశాలమేరకు వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్వీ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సీజ్‌చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో అనేక అవకతవకలు గుర్తించినట్లు ఇవి క్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఉన్నాయని, అందువలన చట్టపరమైన నిబంధనల ప్రకారం డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సీజ్‌చేసినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పి.చైతన్య, సీహెచ్ శ్రీనివాస్, ఎండీ.ఫయాజునుద్దీన్, లీలా, ఎండీ.సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం తహశీల్దార్ బదిలీ

**- నూతన తహశీల్దార్‌గా రాజారావు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 21:**
అశ్వాపురం నూతన తహశీల్దార్ గా కొండపల్లి రాజారావు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. తహశీల్దార్ గా ఇక్కడ పనిచేసిన స్వర్ణ గుండాల తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. గుండాల మండలం లో పనిచేసిన రాజారావు అశ్వాపురం మండలం కు బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ రాజారావు మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయం కు వచ్చిన ప్రజలు నేరుగా నన్ను కలవచ్చును అని, దళారులను నమ్మవద్దు అని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని సిబ్బందికి తెలపడం జరిగింది అని అన్నారు.




# రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవనన నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రి అయ్యాడని, అనేక రకాల సేవలను దేశ ప్రజలకు అందజేసిన గొప్ప నాయకుడుఅని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, సామా శ్రీనివాసరెడ్డి, పొలమూరి రాజు, గాండ్ల సురేష్, కురం రవి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వలసగ్రామంలో మిషన్ ఇంద్రధనుష్

**మణుగూరు, ప్రభాతవార్త, మే21 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో మిషన్ ఇంద్రధనుష్ స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంప్ నిర్వహించారు. పిల్లలకు స్పెషల్ ఇమ్యునైజేషన్ టీకాలు వేసి అవగాహన కల్పించారు. ఈనెల 28వరకు ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉంటుందని వైద్యసిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అనసూర్య, రాంప్రసాద్, శైలజ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హైస్కూలు హెచ్ఎం కళ్యాణికి సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే21 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణిని బుధవారం ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సింగరేణి హైస్కూలు హెచ్ఎంగా పూర్తిబాధ్యతలు చేపట్టిన కళ్యాణిని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా సింగరేణి వర్క్‌షాప్‌లో అవగాహన సదస్సు

**కొత్తగూడెం టౌన్, మే 21 – ప్రభాతవార్త:**

ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. ఉపేందర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు రక్తపోటు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ... రక్తపోటు నియంత్రణకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఉప్పు, కొవ్వు, చక్కెర తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవలని,పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, ఆకుకూరలు వంటివి మేలు చేస్తాయనీ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. అధిక బరువు రక్తపోటుకు ప్రధాన కారణమని మద్యపానం, ధూమపానం మానేయాలని ఈ అలవాట్లు రక్తపోటును తీవ్రతరం చేస్తాయి. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచుతాయనీ, రోజుకు 78 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరమని, రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని. సొంత వైద్యం చేసుకోవద్దని. ఒకవేళ వైద్యులు మందులు సూచిస్తే, వాటిని క్రమం తప్పకుండా వాడలని ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చునీ తెలిపారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం



కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆ ఆదేశాలను అమలు చేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులు దురలవాట్లకు దూరంగా ఉండాలని తమ ఆరోగ్యం పట్ల తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ... రక్తపోటు కొరకు తమ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం గారికి, జనరల్ మేనేజర్ షాలెం రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం మరియు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా ఓట్ ఆఫ్ థాంక్స్ చెబుతూ, కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్‌మెన్‌లు నాగమోహన్, వెంకట్రామ్, రవి, సీనియర్ కార్మికులు, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూగర్భ గనిలో విషవాయువులు...

## - అప్రమత్తమైన అధికారులు

**రుద్రంపూర్, మే 21 – ప్రభాతవార్త:**



భూగర్భ గనిలో విషవాయువులు వెలువడంతో అధికారులు అప్రమత్తమై నష్ట నివారణ చర్యలకు పూనుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే 5 ఇంక్లైన్ భూగర్భ గనిలో ఆదివారం సెకండ్ షిఫ్టులో విషయవాయువులు వెలువడుతున్న విషయాన్ని గుర్తించి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలకు పూనుకున్నారు. సహజంగా భూగర్భ గనుల్లో ఉండే బొగ్గు తనంతట తాను వేడెక్కుతుంది. ఆ సమయంలో భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికుల కోసం పంపించే గాలి దానికి తగలడంతో అది మండి కార్బన్ మోనాక్సైడ్ అను విషవాయువును వెలువరిస్తుంది. గనిలోని 73 లెవల్ 7 రేస్ వద్ద గ్యాస్ పడినట్లు తెలుస్తుంది. విషయాన్ని అధికారులు చాలా గోప్యంగా ఉంచుతున్నారు గ్యాస్ పడిన ప్రాంతంలో గాలి వెళ్లకుండా గోడలు నిర్మించాలా... స్థావింగ్ విధానం ద్వారా ఇసుక లేక నీటిని పంపించి. మంటలను ఆర్పే పనులను వేగవంతం చేస్తున్నారు. పాత వీడికే ప్యాన్ వద్ద పనిచేసే ఉద్యోగులు గ్యాస్ పడిన విషయాన్ని గాలి ద్వారా గుర్తించకపోవడం వల్లనే దీని తీవ్రత ఎక్కువైనట్లు తెలుస్తోంది.

# పార్కింగ్ ఏర్పాటు చేయాలి

**రుద్రంపూర్, మే 21 – ప్రభాతవార్త:**



రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో వర్కర్స్, స్పోర్ట్స్ మెన్ అభ్యర్ధన మేరకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఏరియా జీఎం శాలెంరాజును కలిసి పలు సమస్యలను విన్నవించారు. జయశంకర్ గ్రౌండ్ లో ఉన్న సమస్యలను తెలపడం జరిగింది, 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని భావిస్తూ, జయశంకర్ గ్రౌండ్ నందు పార్కింగ్ లేకపోవడం వల్ల గ్రౌండ్లోకి వెహికల్స్ రావడం వల్ల వాకర్స్ కి, స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతున్నది, గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్, గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేసినట్లే అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్ మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వెహికల్ పార్కింగ్, వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్ పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి పైన పేర్కొన్న సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, దానికి జి.ఎం స్పందిస్తూ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పచ్చి రొట్ట, జీలుగు విత్తనాలు పంపిణీ

## - సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - ఏ డి ఏ తాతారావు

**పినపాక ప్రభాతవార్త:** పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు పచ్చిరొట్ట జీలుగు విత్తనాలను ఏ డి ఏ తాతారావు రైతులకు సబ్సిడీపై అందజేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ సహకార సంఘం కార్యాలయంలో యంలో రైతులకు అందుబాటులో 30 కేజీల జీలుగు విత్తనాల సంచి 4275 ఉండగా అందులో 2137 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ ఇస్తూ 2137 రూపాయలకు మాత్రమే రైతులు చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. వానకాలం పంటలు వేసే రైతులు ముందుగా భూమిని దున్ని పచ్చిరొట్ట జిలుకు విత్తనాలు చల్లడం వల్ల పొలానికి సహజ సిద్ధమైన బలం లభిస్తుందని తద్వారా వేసిన పంట దిగుబడిని పెంచుకోవచ్చని ఆయన రైతులకు తెలిపారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాలను స్థానిక రైతులు కొనుగోలు చేసి ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీని సద్వినియం చేసుకుంటూ తమ పంటల దిగుబడులు పెంచుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు,పీఏసీఎస్ సీఈఓ సునీల్, కార్యాలయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, మే 21, ప్రభాతవార్త:**




దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి వేడుకలను బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి సారి కంప్యూటర్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అన్నారు. ఆనాడు కంప్యూటర్లను భారతదేశానికి పరిచయం చేసి ఎంతోమంది యువకుల జీవితాల్లో వెలుగు నింపిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ఒకవైపు పార్టీని మరోవైపు ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి రాజీవ్ గాంధీ ఉన్నారు. అలాంటి వ్యక్తిని విద్రోహులు కుట్రలు, కుతంత్రాలు చేసి బాంబులతో దాడి చేసి హత్య చేయడం జరిగిందన్నారు. రాజీవ్ గాంధీ మన మధ్య లేకపోయినా వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు మండల రాము, జాఫర్, సుదర్శన్ కోరి, జీవి భద్రం, నందకిషోర్, పర్రె శ్రీను, గుండంపల్లి సతీష్, ఆజామ్, ఇమామ్, కుమ్మరి కోటయ్య, యాకుబ్, సలీమ్, శంకర్, సువర్ణపాక సత్యనారాయణ, పడిదల నవీన్, నాయకులు పాల్గొన్నారు.

# జిలుగు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## - అజ్మీర బావ్ సింగ్

**ఇల్లందు టౌన్, మే 21, ప్రభాతవార్త:**



విత్తనాల ధరల నియంత్రణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అజ్మీర బావ్ సింగ్ కోరారు. బుధవారం ఇల్లందు వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల ధరలు గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా పెరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒకవైపు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, పచ్చిరొట్ట వేసి భూమిని సారవంతం చేసుకోవాలని రైతులకు సలహా ఇస్తున్నప్పటికీ, మరోవైపు విత్తనాలను అధిక ధరలకు అమ్మడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. విత్తనాల కొనుగోలుపై ప్రభుత్వం కఠిన నిఘా పెట్టాలని, జిలుగు, జనుము విత్తనాలను గత ఏడాది కంటే తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సాగు పనులు ప్రారంభమైన ఈ సమయంలో నకిలీ విత్తనాల ఆగడాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది దళారులు నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాసాని హరిప్రసాద్, భూక్యా సురేష్, రమేష్ ,రాందాస్, శీను ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలి

**దమ్మపేట రూరల్, మే 21 ప్రభాతవార్త :**

విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్య బోధించాలని సిహెచ్. స్వరూప్ అన్నారు. మండల పరిధిలోని పట్వారి గూడెం పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయులు వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ సిహెచ్. స్వరూప్, జిల్లా రిసోర్స్ పర్సన్ బి. శంకర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధనలో చాలా మార్పులు వచ్చాయని, దాని కనుగుణంగా ఉపాధ్యాయులు తమను తాము మార్చుకోవాలని, పాఠశాల విద్యలో ఏ వన్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. ప్రాథమిక విద్యా బోధనలో కృత్యోదంగా బోధన సాగించాలని, ఐ టి సి ఉపకరణాలను బోధన విధానంలో విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలలో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి విద్యార్థులకు సులువమైన పద్ధతిలో బోధించాలని కోరారు. ప్రతి విద్యార్థితో స్నేహపూర్వంగా మెలగాలని, ప్రతి పాఠశాలలో ఒక విజన్



ఏర్పాటు చేసుకొని లక్ష్యాలను సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారిని కె. లక్ష్మి, బి.రామకృష్ణ, కె.ప్రభాకర్, వి. రాంబాబు, కె.రవి, బి. రామ్ సాగర్, కృష్ణ, సౌమ్య, శరోన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య బలోపేతానికి కృషి

## - ఎమ్మెల్యే జారి ఆదినారాయణ

**అశ్వరావుపేట టౌన్ మే 21 ప్రభాతవార్త**

నియోజవర్గ వ్యాప్తంగా అన్ని పాఠశాలలో విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రధమ ప్రాధాన్యతను ఇస్తానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ పాఠశాలలో కూడా మౌలిక వసతుల సౌకర్యం లేకుండా ఉండకూడదని అందుకు అవసరమైతే తన ప్రత్యేక నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. ఎలాంటి రంగంలోనైనా మనిషి ఎదుగుదల చెందాలంటే దానికి దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయుడైనని గుర్తు చేశారు. రానున్న కాలంలో నియోజకవర్గ కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలను త్వరలోనే ప్రారంభించుకో బోతున్నామని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఆచరించి విద్యార్థులను అత్యంత నైపుణ్యంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఆయన నియోజకవర్గ నుంచి తయారు చేసే




బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుసంధానంగా విద్యా ప్రమాణాల్లో కూడా మార్పులు చేయాల్సి వస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం తీసుకుంటున్న శిక్షణలను ఉపాధ్యాయులు తప్పనిసరిగా బాధ్యత విధంగా తీసుకొని పాఠశాలల్లో వాటిని తూచా తప్పక అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, కోర్స్ డైరెక్టర్ పి ప్రసాద్ రావు, జిల్లా రిసోర్స్ పర్సన్ లు సిహెచ్ స్వరూప్ , జి శంకర్ స్థానిక ఆర్పీలు శ్రీశైలం, నాగేశ్వరరావు భాస్కర్, సీతారాముడు, వెంకటేష్, శ్రీనివాసరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పీ వీరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బెడ్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రైవేట్ కంపెనీలు

**దమ్మపేట మే 21 ప్రభాతవార్త**

పారదర్శకంగా పనిచేస్తున్న ఆయిల్ ఆయిల్ పెట్ పై కొన్ని ప్రైవేట్ కంపెనీలు తప్పుడు ప్రచారం చేయిస్తున్నాయని సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం లు పేర్కొన్నారు. జరిగిన ఒక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సంస్థగా ఆయిల్ ఫామ్ రైతుల్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ వస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని లక్ష్యంతో రైతులకు అత్యధిక ధరలు ప్రోత్సాహాలు సబ్సిడీలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రంతో పలుమార్లు మాట్లాడి నందుకు ఆయిల్ ఫామ్ మద్దతు ధర ప్రస్తుతం, రూ.21 వేలకు చేరింది , దీంతో ఇది రైతు జీవన ప్రమాణాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర పోషించిందని అన్నారు. అయితే ఈ విజయానికి వ్యతిరేకంగా కొన్ని ప్రైవేటు కంపెనీలు తక్కువ ఆయిల్ ఫామ్ గెలలు నూనె శాతం ఓ ఐ ఆర్ తో తక్కువ ధర చెల్లింపు



కోసం తప్పుడు ప్రచారాన్ని వ్యాపింప చేస్తున్నారని ఇది సంస్థ ఖ్యాతిని దిగజార్చడమే కాకుండా నిబద్ధత కలిగిన చిన్న సన్న కారు రైతులను నిరుత్సాహ పరుస్తుందని వీటిని విరివించుకోవాలని హితవు పలికారు.

# కొణిజర్ల మండల టీడీపీ అధ్యక్షులుగా తాత సుధాకర్ రావు

## - వరుసగా నాలుగో సారి ఏకగ్రీవ ఎన్నిక

**కొణిజర్ల మే 21 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ కొనిజర్ల మండల అధ్యక్షులుగా తాత సుధాకర్ రావు ను నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. బుధవారం స్థానికకొణిజర్ల మండల తెలుగు దేశం పార్టీ నాయకుల విస్తృత సమావేశం దుద్దిపుడి గ్రామంలో నిర్వహించగా ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రామనాధం హాజరైనారు. ఈ సందర్భంగా వారు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం పార్టీ నిర్మాణాత్మకమైన భూమిక పోసించి పార్టీని ముందుకు నడిపించడంకోసం కార్యరూపం డాల్చేవిధంగా నాయకులకు దిశా నిర్దేశం చేసినారు.తదుపరి నాయకులు అభిప్రాయాలు కూడా తీసుకొని అనంతరం కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికను నిర్వహించగా మండల పరిధిలో గల పాత కాచారం గ్రామానికి చెందిన తాత సుధాకర్



రావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పై పూర్తి విశ్వాసంతో వరుసగా నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల నాయుకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపి, తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తూ నిత్య ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంకోసం పాటుపడుతూ పార్టీను ముందుకు నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి చలపతిరావు, ధామా శ్రీనివాసరావు, మరియదాసు, గౌస్ హనుమాన్, మాదిన్ని వెంకటేశ్వర్లు, బండారుపల్లి భాస్కరరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, ఆమోద్, పిడియాల శ్రీనివాసరావు, ఎస్కే మీరా, మేడే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## దహన సంస్కారాలకు చేయూత




**దమ్మపేట రూరల్, మే 21 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన బత్తుల కుమారి అనారోగ్యంతో బాధపడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతలపూడి ఆసుపత్రిలో మృతి చెందినది. కుమారి మృతదేహాన్ని చింతలపూడి ఆసుపత్రి నుండి మృతురాలు స్వగ్రామమైన మల్కారం గ్రామానికి షేక్. అజీమ్, పాలడుగుల అబ్బులు, రొయ్యల కుమార్, షేక్ జాన్ పాషా, పలువురు యువకులు కలిసి కుమారి దహన సంస్కారాలకు రూ.3000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కరోనా సమయంలో కూడా ఇటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించిన యువకులను గ్రామస్తులు పలు పార్టీల నాయకులు అభినందించారు.

## అధ్యక్ష పదవులకు దరఖాస్తులు స్వీకరణ



**దమ్మపేట రూరల్ మే 21 ప్రభాతవార్త :**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ మండలాల అధ్యక్ష పదవులకు మండల పరిధిలోని పట్వారి గూడెం చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.కార్యక్రమంలో అధ్యక్ష పదవులకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం.వీరయ్య,టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు హనుమాన్ జయంతి

**దమ్మపేట రూరల్, మే 21 ప్రభాతవార్త :**

నేడు హనుమాన్ జన్మదిన సందర్భంగా హనుమాన్ సేన ఆధ్వర్యంలో గురువారం దమ్మపేట మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలలో, అలాగే బైక్ ర్యాలీలో హిందూ బంధువులు అందరూ పాల్గొని స్వామివారి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమాన్ సేన సభ్యులు కోరారు.

# రైతులంటే తనకు ఎంతో ఇష్టం..

- విచ్చలవిడిగా రసాయనాలు వాడకండి...
- సహజసిద్ధమైన ఎరువులపై దృష్టి సారించండి..
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

తల్లాడ, మే 21, ప్రభాతవార్త





రైతులంటే తనకు ఎంతో ఇష్టం అని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను రాజు చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన అనంతరం చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోయినా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ముందుగానే జీలుగులను ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రైతులకు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ధాన్యానికి బోనస్ కూడా ప్రకటించగా ఒక్క తల్లాడ మండలానికే రూ. 30 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని గుర్తు చేశారు. ఈ సీజన్‌లో ధాన్యం విషయంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని వాటిని భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు కూడా విచ్చలవిడిగా రసాయనాలు వాడవద్దని, వాటి ద్వారా రైతులకు గుండెపోటు, క్యాన్సర్ వ్యాధులతో కుటుంబాలకు దూరమవుతున్నారని, రైతులు సహజ సిద్ధమైన ఎరువుల వాడకం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, విచ్చలవిడిగా రసాయనాలు వాడితే అనారోగ్యం పాలవుతున్నారని, చిన్న తనం నుండే ఆరోగ్య సమస్యల ఎదురవుతాయని గుర్తు చేశారు. రైతులు బయోఫెర్టిలైజర్ వాడే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన పెంపొందించాలని కోరారు. సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మాట్లాడుతూ ఈ రబీలో ఎమ్మెల్యే రాగమయి, మంత్రులు తుమ్మల సహకారంతో సొసైటీ పరిధిలో 2,37,000ల ధాన్యం బస్తాలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, తనకెంతో గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం రైతులకు జీలుగులతో పాటు పిల్లి పెసర సంచులు కూడా అందించడం కోసం ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశామని, అవి కూడా వస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తన సొసైటీను ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం తపన పడుతున్న తమకు ప్రతి ఒక్కరు అండదండలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓలు త్రివేణి, నరేష్, ఎమ్మార్వో వి. సురేష్‌కుమార్, ఎంపిడిఎ ఏ. సురేష్‌బాబు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, దగ్గల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, అడపా అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు సత్వరమే చెల్లించాలి: భూక్యా

- ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం..

కొణిజర్ల మే 21ప్రభాతవార్త:

గత ఆరు వారాల నుంచి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు సత్వరమే విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మండల పరిధిలో బోడియ తండా ఉపాధి పనులు చేస్తున్న పని ప్రదేశంలో సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఆరువారాల నుంచి పనిచేస్తూన్న బిల్లులు సకాలంలో అందటం లేదని, గుట్టల పక్కన వర్షపు నీరు వెళ్ళటానికి కాలువల పని కష్టంగా ఉందని కూలీలు తమ గోడును తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఉద్దేశించి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ సర్కార్ లో తీసుకురావడం జరిగిందని, నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ బడ్జెట్లో నిధులు సక్రమంగా కేటాయించకుండా కోతలు విధించిందని విమర్శించారు, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు, పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు సకాలంలో చెల్లించడం కోసం సిపిఎం ప్రజాసంఘాలు పోరాడుతుందని గుర్తు చేశారు, ఈనెల 30న ఉపాధి కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో



ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను ఉపాధి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలందరికీ అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరాడుతుందని సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఉద్యమాలలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు, అనంతరం ఉపాధి హామీ టెక్నికల్ ఆఫీసర్ కు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి, వేతనాలు తగిన స్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు, కార్యక్రమంలో సిపిఎం తనికెళ్ల గ్రామ నాయకులు యాస వెంకటేశ్వర్లు ఉపాధి కూలీలు ధరావత్ శ్రీను, ధరావత్ సక్క, అజ్మీర రాముడు, ధరావత్ రాం లాల్, వాంకుడోత్ సుభాని, ధరావత్ సరోజ, భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబు మేళాను సద్వినియోగం చేసుకోండి

- మండల అధికారులు

కారేపల్లి మే 21 ప్రభాతవార్త :



సింగరేణి సంస్థ సహకారంతో మే 24న ఖమ్మం జిల్లా వైరాలో మేగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జి సురేందర్ ఎమ్మార్వో సంపత్ కుమార్ ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వైరాలో నిర్వహించే జాబ్ మేళా కు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పర్యవేక్షణలో సింగరేణి కాలరీస్ సహకారంతో . 80 ప్రైవేటు సంస్థలు, 5000 ఉద్యోగాలకు సంబంధించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమం చేపట్టారన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో నివసిస్తున్న నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లభించక పడుతున్న ఇబ్బందులను కొంతమేర పరిష్కరించే క్రమంలో జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఫార్మసీ డిప్లమా బీటెక్ చేసిన అభ్యర్థులు 18 నుండి 40 సంవత్సరాల లోపు వయసు గల వారు అర్హులన్నారు. యువతీ యువకులు పోస్టర్ నందు ఇచ్చిన స్కానర్ ద్వారా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.వైరా పట్టణం ఎన్ వి ఎస్ గార్డెన్ మజీద్ రోడ్ లో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. సింగరేణి మండలం నుంచి నిరుద్యోగులు వైరాకు తరలి వెళ్లేందుకు వీలుగా పలువురి సహకారంతో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పగడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

తల్లాడ, మే 21, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిక్ ఐడి నెంబర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత వారం రోజుల నుండి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారి హసీనా బేగం రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, దుగ్గిన్ని వెంకటయ్య, దొబ్బల రమేష్, చిలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధి వర్ధంతి వేడుకలు

తల్లాడ, మే 21, ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తగూడెం రోడ్‌లో ఉన్న రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, కేతేపల్లి భాస్కరరావు, కటికి కిరణ్‌కుమార్, మూకర ప్రసాద్, ఎర్రి కృష్ణమూర్తి, గోగుల వెంకటేశ్వర్లు, వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

కామేపల్లి, మే 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన సామ నాగిరెడ్డి ఉమా దంపతుల కు మార్తె మోనిక, నిఖిల్ వివాహ వేడుకలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రి య హరి సింగ్ నాయక్ బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, సొసైటీ మాజీ చైర్మన్ తీర్దాల చిదంబర్ రావు, బీఆర్ఎస్ మండల మాజీ ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాస్ రావు, మండల పార్టీ సీనియర్ నాయకులు వడియాల కృష్ణరెడ్డి, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించండి...

**- జీలుగు విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే**



**సత్తుపల్లి మే 21 (ప్రభాతవార్త) :** ప్రతిసారి భూమిలో వేసిన పంట వేయకుండా పంటల మార్పిడి విధానాన్ని రైతులు అవలంబించినట్లయితే అధిక దిగుబడులతో పాటు లాభాలు కూడా గడించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద రైతులకు సూచించారు. సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం ( పిఎసిఎస్ ) ఆధ్వర్యంలో బుధవారం రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ సొసైటీ అధ్యక్షుడు చల్లగుల్ల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను సలహాలను రైతులు పాటిస్తూ ఏ సమయంలో ఏ భూమిలో ఏ పంట వెయ్యాలనేది వారు తెలియజేస్తారని ఆమె అన్నారు. పంటల మార్పిడి విధానం కాకుండా ఒకే పంట వేసినట్లయితే భూమిలో ఉన్న సారం మొత్తం తగ్గిపోయి తద్వారా దిగుబడులు కూడా ఆశించిన విధంగా రావని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల సహాయ సహకారాలతో నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీల హామీలను రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేస్తూ ప్రజల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి అన్నారు. రానున్న మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీని ఎలా ఆదరించా రో ఇప్పుడు కూడా అలానే ఆశీర్వదించాలని ఎమ్మెల్యేకోరారు. జీలుగు విత్తనాలు 30 కేజీలు బస్తా బయట మార్కెట్లో రూ4270 లు అని ప్రభుత్వం దీన్ని 50 సబ్సిడీపై రూ 2137 50 పైసలు కి రైతుకు అందించటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇది రైతు ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏవో శ్రీనివాసరావు, సొసైటీ సీఈవో సతీష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి పార్టీ పట్టణ అధ్యక్షులు గాదే చెన్నారావు పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు పింగళి శామ్యూల్ ఎండి కమల్ పాషా గ్రామ ప్రముఖులు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.




## జీలుగు విత్తనాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాగమయి

**వేంసూర్, మే 21, (ప్రభాతవార్తన):**



వేంసూరు మండలం లోని మర్లపాడు, పల్లెవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఏసిఎస్) లలో బుధవారం రైతన్న లకు జీలుగు విత్తనాలను శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని దేశం లో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రివర్యులు బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, లచ్చన్నగూడెం పిఏసిఎస్ చైర్మన్ గండ్ర సోమిరెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, ఎఒ రామ్మోహన్ రావు ఏఈఓ, సీనియర్ నాయకులు జెల్లి జగన్మోహన్ రావు, ఎర్రా సత్యం, గడిపర్తి శ్రీను, రేగళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, సతీష్, వేణు, రాజేష్, సూర్యనారాయణ, విజయ్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**పెనుబల్లి, ప్రభాతవార్త, మే 21:** వియం బంజర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయం నందు పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న పూజ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నుండే ఆలయము నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, గర్తన్యాసం, దాతన్యాసం తదితర కార్యక్రమాల అనంతరం ఉదయం 8 గంటల సమయంలో స్వామి వారి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. అనంతరం భక్తుల దర్శనార్థం స్వామివారిని అలంకరించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గురువారం కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు గురువారం వచ్చాక పూజా కార్యక్రమాల అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవం నందు ఆలయ కమిటీ వారు వంగా. చిన్న పండు, మిట్టపల్లి. నరేంద్ర, అనుమోలు. సాంబశివరావు గ్రామస్తులు వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



# శివ వేణు కుటుంబాన్ని పరామర్శించిన ఐడిసి చైర్మన్ మువ్వ

**సత్తుపల్లి మే 21 (ప్రభాతవార్త) :**



సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు మాతృమూర్తి శివ లక్ష్మీ తాయారమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఇరిగేషన్ సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు బుధవారం బేతుపల్లి గ్రామం లోని ఆయన స్వగృహానికి వెళ్లి లక్ష్మీ తాయారమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శివవేణు కుటుంబాన్ని మువ్వా విజయ్ బాబు పరామర్శించి ఆయనకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట మట్ట ప్రసాదు పలువురు ఉన్నారు.

# చంద్రుపట్లలో మా ఇంటి మణిదీపం

**కల్లూరు, మే 21, (ప్రభాతవార్త):**



కలెక్టర్ ఆదేశానుసారం కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. బండి శైలజ సాయికుమార్ దంపతులకు ఆడబిడ్డ జన్మించిన కారణంగా సీడిపివో నిర్మలా జ్యోతీ అధ్యక్షతన బాలింత ఇంటికి వెళ్లి స్వీట్స్, పండ్లు ఇచ్చి శాలువాల తో తల్లిదండ్రులను, అమ్మమ్మ తాతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఆడపిల్ల ఇంటికి వెలుగు అని బిడ్డను మగ పిల్లవాడితో సమానంగా పెంచాలని, చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ, సూపర్వైజర్ సుజాత, ఏఎన్ఎం విజయ కుమారి, అంగన్వాడి టీచర్ లు, ఆశ లు, తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన నేత రాజీవ్ గాంధీ...

**- సత్తుపల్లిలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి**

**- వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు...**

**సత్తుపల్లి మే 21 (ప్రభాతవార్త) :**



భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనున్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ నిరుద్యోగ యువతీ యువకులకు సాంకేతిక రంగంలో ఉపాధి కల్పించారని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు నాడు ప్రవేశపెట్టారని ప్రజల కోసం పనిచేసే దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ ఆశయాలు ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ తోట సుజలా రాణి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ ప్రముఖులు చల్ల గుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్ ఉడతనేని అప్పారావు, ఎండి కమల్ పాషా తదితర అభిమానులు పార్టీ కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కల్లూరు, మే 21, (ప్రభాతవార్త):** కల్లూరు మండలం లో బుధవారం జరిగిన పలు వివాహా కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. కల్లూరు మండలం, హనుమాన్ తండా గ్రామం లో జరిగిన బానోత్ శ్రీను కుమార్తె వధువు చి. శ్రీ భువనేశ్వరి వివాహా వేడుక కార్యక్రమం లో, లక్ష్మా తండా గ్రామం లో భానోత్ రవి కుమార్ కుమార్తె వధువు చి. మమత వివాహా వేడుక కార్యక్రమం లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నవ భారత నిర్మాణానికి పునాది రాజీవ్..

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దిన్



**కూసుమంచి, మే 21 (ప్రభాతవార్త) :**

దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీయేనని సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హాఫీజుద్దిన్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను సీనియర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ శ్రేణులతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, కంప్యూటర్, టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయం కల్పించి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని తెలిపారు. సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి, దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎప్పటికి మరవలేమని హాఫీజుద్దిన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టే గుర్వయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, సీనియర్ నాయకులు మంకేన శ్రీనివాస్, యడవల్లి రామిరెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, బానోత్ పీర్యానాయక్, యడవల్లి ముత్తయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, పెండ్ర అంజయ్య, రేలా ప్రదీప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ శరత్, చెన్ను వెంకటరమణ, బెల్లంకొండ కిరణ్, భుపాల్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా, కందుల వెంకన్న, బొంగా నాయక్, కాంతారావు, కన్నెబోయిన నాగేశ్వరావు, రామారావు, పవన్ రెడ్డి, భీష్మా చారి, సైదులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు విత్తనాల కొరత చూపిస్తే చర్యలు తప్పవు..

## - డీలర్ల సమావేశంలో డీఏఓ పుల్లయ్య




**కూసుమంచి, మే 21, (ప్రభాతవార్త) :**

రైతులకు సరిపడా విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని, ఎవరైనా డీలర్లు, దుకాణదారులు విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తే అట్టి వ్యాపారిపై, డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య హెచ్చరించారు. బుధవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాల విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విధిగా లైసెన్స్ డిస్ప్లే చేయాలని, స్టాక్ బోర్డు, ప్రైస్ లిస్టును పొందుపరచాలని, లైసెన్సులు ఎప్పటికప్పుడు ఓ ఫామ్ లో బీసీలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎటువంటి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించరాదని, ఆ విధంగా గమనిస్తే వాటి డీలర్ల పై విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని సూచించారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ ఏ డి ఏ వాసవిరాణి మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా అడిగిన రిపోర్టులను అందించాలని తెలియజేశారు. విత్తన చట్టం మరియు ఇతను నియమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంట్ డీలర్లకు వివరించారు. కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని తెలియజేశారు. అనంతరం తిరుమలయపాలెం ఎస్సై జగదీష్, కూసుమంచి ప్రొఫెషన్ ఎస్ఐ దివ్యశ్రీ మాట్లాడుతూ డిలర్లందరూ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, నకిలీ విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎన్ఎఫ్ఎల్ కంపెనీ వారి సౌజన్యంతో ఎరువుల డీలర్లకు నూతన ఈ పిఓఎస్ మిషన్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని టెక్నికల్ ఏవో పవన్ మాట్లాడుతూ డీలర్లు అందరూ రానున్న సీజన్లో ఇబ్బంది లేకుండా యూరియా, డిఏపీ నిల్వలను ఉంచుకోవాలని, ఎరువుల విక్రయాలను ఈపిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు సీతారాం రెడ్డి, వాణి, రాధా, ఉమా నగేష్, డీలర్లు పాల్గొన్నారు.

# బీజేపీలో 20 కుటుంబాలు చేరిక

## - సాదరంగా ఆహ్వానించిన బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**పాల్వంచ, మే 21 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈరోజు పాల్వంచ వర్తక సంఘ భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీనగర్ శ్రీనగర్, ఏరియాల నుండి కేతిని కుమారి, ఎర్రం శెట్టి రాజేశ్వర్ గారి, శెట్టి రమాదేవి, కోల సీత, పూస కార్తీక్,, కామపాటి ఈశ్వరి, దుంపటి అరుణ, డి మహేష్, కొత్తపల్లి వెంకటమ్మ, ఎస్ రాము ఆధ్వర్యంలో 20కుటుంబాలు బిజెపిలో చేరాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారికి బిజెపి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర సారథ్యంలో 14 కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశంలో 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా రేషన్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులకు కిసాన్ సన్మాన యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి ఇన్సూరెన్స్ పథకాలు, అటల్ పెన్షన్ యోజన, ముద్ర రుణాలు, వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అంతేకాకుండా దేశంలో 370 ఆర్టికల్ రద్దు త్రిబుల్ తలాక్, వన్ నేషన్ వన్ ఎలక్షన్, వంటి అనేక సంస్కరణలతో పాటు భవ్య రామ మందిరం నిర్మాణాన్ని చేపట్టారన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. మోడీ చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల వల్ల ప్రజలు భారతీయ జనతా పార్టీ లో చేరుతున్నారని, ఆయనతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.. రాబోయే తెలంగాణలో ఎప్పుడూ ఎన్నికలు జరిగినా బీజేపీ దే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు.. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కల్లెం విజయ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య రవి నాయక్, కిసాన్ మోర్చా డిస్టిక్ ప్రెసిడెంట్ భూక్య వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కటికల రంజిత్, ఎస్సీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ కల్లోజు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి

**కొత్తగూడెం టౌన్, మే 21 - ప్రభాతవార్త:**

భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు.



ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, మాదా శ్రీరాములు, ఖాన్, 12వ వార్డు పాషా, సామంతుల శంకర్, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.




# ఐటి రంగం అభివృద్ధిలో రాజీవ్ సేవలు మరవలేనివి

## -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

## -ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్తః**



సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మహనేత రాజీవ్‌గాంధీ అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గాంధీపధం కన్వీనర్ రెడ్డిమళ్ళ బాబురెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత రాజీవ్ గాంధీ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కృషి వల్లనే దేశంలో ఐటి రంగం అభివృద్ధి సాధించి నేడు లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిందన్నారు. అనంతరం పులిహర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, స్దానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు, షేక్ సుభాన్‌మియా, జంగం లక్ష్మీనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఖాజామియా, గోపి ఉపేందర్‌రావు, కొండ ఉపేందర్, కుక్కల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, చింతల లక్ష్మీనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు హనుమాన్ ఛాలీసా అఖండ పారాయణం

**కొత్తగూడెం టౌన్, మే 21 - ప్రభాతవార్త:**

హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ విష్ణు సహస్త్ర నామ స్త్రోత్ర, శ్రీ హనుమాన్ చాలీసా అఖండ పారాయణ 12 గంటల పాటు ఉంటాయని ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉరువారం కొత్తగూడెం సీఎంపీఎఫ్ కార్యాలయం పక్కన ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 5.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ అఖండ పారాయణం ఉంటుందని, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం స్వామివారికి నూతన వస్త్రాధారణ, సహస్త్ర నామార్చన, ఆకు పూజ, పెద్ద స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ ఉంటుందని, వడమాల నారాయణ సేవలో పాలుపంచుకునే వారు సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు నాగేందర్, అర్చకులు మధుసూధనా చార్యులు కోరారు.

# ఆపరేషన్ మాడ్ సక్సెస్

**ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్**

**27 మంది మావోయిస్టులు మృతి**

**మృతుల్లో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, మరికొంత మంది అగ్రనేతలు**

**భారీగా ఆయుధాలు మందుగుండి సామాగ్రి స్వాధీనం..**

**నక్సలిజం నిర్మూలనే ధ్యేయం**

**జవాన్ల కృషి అభినందనీయం : ప్రధాని నరేంద్ర మోడి ఎక్స్ వేదికగా వెల్లడి**

**2026 మార్చిలోపు మావోయిస్టుల అంతం తప్పదు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**

**డిఆర్జి జవాన్ మృతి పలువురికి గాయాలు..**





**చర్ల, మే 21 ,( ప్రభాతవార్త ) :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆపరేషన్ బ్లాక్ హిల్స్ చేపట్టి నేటికి నెలరోజులు కావస్తుంది.ఈ నెల రోజుల వ్యవధిలో వేల మంది బలగాలు బ్లాక్ హిల్స్ ( కర్రిగుట్టల)ను చుట్టు ముట్టి భారీ ఆపరేషన్ చేపట్టింది ఈ క్రమంలో భారీగా ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర రాకెట్ లాంఛర్లను స్వాదీనం చేసుకొని మావోయిజానికి భారీ నష్టం చేకూర్చారు.కరిగుట్టల ఆపరేషన్ 36 మంది మావోయిస్టులు హతమైయ్యారు.అనుకోకుండా పహల్గా ఉగ్రదాడి నేపద్యంలో కేంద్రం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.అందులో భాగంగా కేంద్ర బలగాలను వెనక్కి పిలిపించింది.దీంతో ఆపరేషన్ బ్లాక్ హిల్స్ కొంత బ్రేక్ పడిందని సర్వత్రా భావించారు. అయితే సింధూర్ ఆగిపొవడంతో సెర్చ్ ఆపరేషన్ మరింత ఉధృతం చేసారు.ఈ క్రమాంలో భారీ ఆపరేషన్ చేపట్టారు భద్రతా బలగాలు. ఛత్తీస్ఘడ్ నారాయణ్ పూర్ జిల్లా ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడ్ అడవులలో పెద్ద ఎత్తున మావోల ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందటంతో మావోలే లక్షంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం భారీ ఎన్ కౌంటర్ జరిగింది.ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు తో సహా 27 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతిచెందిన కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు కోటిన్నర రివార్డు కలిగి ఉన్నాడు. మృతుల్లో వివిధ కేడర్ లకు చెందిన అగ్ర నాయకులు మరికొందరు ఉండే అవకాశం ఉందని ఊహగానాలు వినిపిస్తున్నాయి.మృతుల వివరాలను పొలీసులు వెల్లడిస్తే వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాగా ఎదురు కాల్పుల్లో డిఆర్జీ జవాన్ మృతి చెందగా మరి కొంత మంది జవాన్లు లకు గాయాలైనట్లు తెలిసింది.వీరిని హుటాహుటిన నారాయణ్ పూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్స అంద చేస్తున్నారు.ఈ ఉదయం నుండి సాయంత్రం జరిగినట్లు తెలిసింది సంఘటనా ప్రాంతం నుండి మృత దేహాలతో పాటు పెద్ద మొత్తంలో ఆయుదాలు, పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి.సెర్చ్ ఆపరేషన్ లో బీజాపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారని పొలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

### ముగిసిన నంబాల కేశవరావు ఉద్యమ ప్రస్తానం

మాఢ్ ఏరియాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన నంబాల కేశవరావు (70) ది ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్నగుడెం గ్రామంలో 1955 లో జన్మించారు. ప్రాధమిక స్వగ్రామంలోనే సాగింది.తాతగారి ఊరైన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య ఇంటర్ టెక్కలి జూనియర్ కళాశాలలో చదివారు.డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుండగా వరంగల్ బిటెక్ సీటు రావడంతో అక్కడ ( ఆర్ ఈ సి ) రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతుండగా రాడికల్ విద్యార్థి సంఘంవైపు అడుగులు వేసారు.ఈయన తండ్రి వాసుదేవరావు ఉపాద్యాయుడు కాగా ఇతనికి ఓ సోదరుడు ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఉన్నారు.నలభై మూడేళ్ల ఉద్యమంలో ఏనాడు ఇంటికి వచ్చిన దాఖలాలు లేవని చెప్పవచ్చును. యుక్త వయస్సు నుండే విప్లవ భావాలు గల కేశవరావు శ్రీకాకుళంలో గిరిజన రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పోరుబాట పట్టారు.1974లో వరంగల్ నీట్ లో ఇంజనీరింగ్ విద్యను ముగించారు.1975 లో పీపుల్స్ వార్ పార్టీలో చేరి తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు.1980 సంవత్సరంలో జరిగిన విద్యార్దుల ఘర్షణలో కేశవరావు పేరు ప్రముఖంగా వినపడింది.గెరిల్లా పోరాటాలు అత్యాధునిక పేలుడు పదార్దాల వినియోగంలో సిద్దహస్తుడిగా పేరుంది. ఆయుధ శిక్షణలోనూ దిట్టగా పేరుగాంచారు.1990 నుండి 2018 వరకు దాదాపు 30 సంవత్సరాల పాటు మావోయిస్టు పార్టీ మిలటరీ మిషన్ కు నేతృత్వం వహించారు. 2018 లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి పదవి నుండి గణపతి తప్పుకోవడంతో కేశవరావు కేంద్ర కార్యదర్శిగా బాద్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఒడిషా ఛత్తీస్ఘడ్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలపై ఆయనకు గట్టి పట్టుంది. 2003 లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అలిపిరిలో బాంబులు పేల్చిన సంఘటనతో పాటు ఛత్తీస్ఘడ్ ప్రతిపక్షనేత కాంగ్రెస్ నాయకులు సల్వాజుడుం సృష్టికర్త మహేంద్రకర్మ నవీన్ పటేల్ ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంఎల్ ఏ లు కిడారి సర్వేశ్వరావు సోము బలిమెల సంఘటన 2010 లో ఛత్తీస్ఘడ్ లో 76 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్ల ఊచకోతలో కేశవరావు కీలకంగా వ్యవహరించారని సమాచారం. ఇతని పై దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో 35 కు పైగా కేసులు నమోదయ్యాయి. ఆపరేషన్ కగార్ చేపట్టిన దగ్గర నుండి నేటి వరకు జరిగిన వివిద ఎన్ కౌంటర్లలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు మృతి చెందినప్పటికీ కేంద్ర కమిటీ కార్యదర్శిని హతమార్చుడం మావో ఉద్యమంపై పట్టు సాధించినట్లైంది.ఈ ఎన్ కౌంటర్ ఘటన దేశ వ్యాపితంగా సంచలనం సృష్టించింది. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దేశ వ్యాపితంగా లక్షల మంది భద్రతా బలగాలను మొహరించి మావోయిస్టుల కొరకు కూంబింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో జరిగిన నారాయణ్ పూర్ ఎన్ కౌంటర్ మావోయిస్టు ఉద్యమానికి కోలుకోని దెబ్బగా చెప్పవచ్చు.మరోవైపు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ప్రభుత్వం తో చర్చలకు సిద్దం మని ఇప్పటికే రెండు ధపాలుగా లేఖ విడుదల చేసారు.అదే విధంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి బూపేష్ తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిది జగన్ చర్చలకు ఆరు నెలలపాటు కాల్పులకు సిద్ధం అని ప్రకటించిన నేపథ్యంలో మావోలతో ఎటువంటి చర్చలు జరిపేది లేదని ఆయుధాలు వీడి లొంగిపొవాలని చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హోంశాఖ మంత్రి విజయ్ శర్మలు పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో భారీ ఎన్ కౌంటర్ జరగడం అందులో కేంద్ర కమిటీ కార్యదర్శి చనిపొవడంతో మావోయిస్టుల్లో మరింత అలజడి నెలకొంది.

### నక్సలిజం పై బలగాల పైచేయి సాదించడం గర్వకారణం.. ప్రధాని నరేంద్ర మోడీ

చత్తీస్గఢ్ లోని మాఢ్ ఏరియాలో భుదవారం జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో 27 మంది మావోయిస్టులు మృతిచెందడం అందులో కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతిచెందడంపై ఎక్స్ వేదికగా నరేంద్ర మోడీ స్పందించారు.దేశంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు నక్సలిజం నిర్మూలనే ద్యేయంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని భద్రతా బలగాలు సాదించిన విజయం గర్వకారణంగా ఉందని వెళ్లడించారు.

### 2026 మార్చి 31లోపు దేశంలో నక్సలిజం ఉండదు..కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

దేశంలో నక్సలిజం ఉణికిలేకుండా చేస్తామని 2026 మార్చి 31లోపు వారి ఆంతం తప్పదని భుధవారం మాఢ్ ఏరియా లో జరిగిన ఎన్ కౌంటర్ 27 మంది మావోయిస్టులు మృతిచెందిన ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు.గడిచిన మూడు దశాభ్దాల కాలంలో ఎన్ కౌంటర్లలో ఇదో పెద్దది అని మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి చనిపొవడం ఇక ఉద్యమానికి ముగింపు తప్పదు అన్నారు.

---


## కారును ఢీ కొట్టిన బొగ్గు టిప్పర్

**ప్రమాదంలో తల్లి కొడుకు మృతి**

**మరొకరి పరిస్థితి విషమం**

**ముగ్గురికి స్వల్ప గాయాలు**

# పుష్కరానికి వెళ్లొస్తూ అనంత లోకాలకు..



**కొత్తగూడెం క్రైమ్ మే 21 ప్రభాతవార్త**

వారంతా దైవదర్శనానికి బయలుదేరారు ఒకే కుటుంబానికి చెందిన తల్లి తండ్రి కొడుకు కోడలు ఇద్దరు మానవులతో కలిసి వారి సొంత వాహనంలో ఆంధ్రప్రదేశ్ రాష్టం కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరుతపుడి గ్రామానికి చెందిన మామిడి శెట్టి వెంకటపతి కుటుంబ సభ్యులంతా ఈనెల 19వ తేదీన కాలేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు బయలుదేరారు అక్కడ పుష్కర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత 20వ తేదీన తిరుగు ప్రయాణంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు దర్శనమానంతరం మంగళవారం తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుచుపల్లి మండలం పెనగడప పంచాయతీ పరిధిలోని చంద్రుకుంట బైపాస్ రోడ్డు వద్ద వారు వెళుతున్న కారును సత్తుపల్లి జేవిఆర్ఓసి నుంచి ఆర్ సి హెచ్ పి కి బొగ్గులోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వచ్చి బలంగా ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో వెంకటపతి భార్య కనకదుర్గ అక్కడికక్కడే మృతి చెందారు కారు నడుపుతున్న వారి కుమారుడు మామిడి శెట్టి వెంకటరత్నం కారు ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో సుమారు రెండు గంటల పాటు పోలీసులు లారీ డ్రైవర్లు కష్టపడి బయటకు తీశారు రెండు కాళ్లు పూర్తిగా కావడం తో అతని వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలిస్తుండగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సమీపంలోకి చేరుకో గాని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు అదే కారులో ప్రయాణిస్తున్న వెంకటపతి మనవరాలు దీక్షి త తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆమెను ఖమ్మం తరలించారు ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది ఈ ప్రమాదంలో మామిడి శెట్టి వెంకటపతి అతని కోడలు జ్యోతి స్వరూప మనువడు చేతన్ శిరీష్ లకు గాయాలయ్యాయి ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.